https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 31 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,అక్టోబర్,30, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



బ్యాలెట్ ద్వారా బీజేపీకి

బుల్లెట్ దింపాం: టీపీసీసీ చీఫ్

- ఆర్ఎస్ఎస్ హెడ్క్వార్టర్స్ నాగ్పూర్లోనే బీజేపీని ఓడించామన్న మహేశ్ గౌడ్
- మోదీ నియోజకవర్గం వారణాసిలోనూ బీజేపీ ఓటమి పాలైందని వెల్లడి
- ధైర్యముంటే మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని సవాల్
- రాబోయే ఎన్నికల్లో బీజేపీకి వంద సీట్లు కూడా రావని జోస్యం



హైదరాబాద్,అక్టోబర్,29:“ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్క్వార్టర్స్లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం” అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన గురువారం హైదరాబాద్లోని గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నియోజకవర్గమైన వారణాసి, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న నాగ్పూర్లలో బీజేపీ ఓటమిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నాగ్పూర్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అభిజిత్ వంజారి, బీజేపీ అభ్యర్థి సుధాకర్ కోహ్లేపై 3,271 ఓట్ల తేడాతో విజయం సాధించారని మహేశ్ గౌడ్ గుర్తుచేశారు. బీజేపీకి కంచుకోటలాంటి, కేంద్ర మంత్రి గడ్కరీ, ఫడ్నవీస్ వంటి నేతలు ప్రచారం చేసిన నాగ్పూర్లో కాంగ్రెస్ గెలవడం సాధారణ విషయం కాదన్నారు. ఇది బీజేపీ సిద్ధాంతాన్ని అక్కడి విద్యావంతులు, యువత తిరస్కరించడానికి నిదర్శనమని పేర్కొన్నారు. వారణాసిలో ఓటమి మోదీ పాలనపై ప్రజా వ్యతిరేకతను సూచిస్తోందని, ఈ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ మోదీ తన వైఫల్యాలను అంగీకరించాలని డిమాండ్ చేశారు. ధైర్యముంటే ఈ ఫలితాలపై మోదీ ప్రెస్ మీట్ పెట్టాలని, గత 12 ఏళ్లుగా ఒక్క మీడియా సమావేశం కూడా నిర్వహించని ప్రధాని కేవలం ట్వీట్లకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వ వ్యతిరేకత అనే బీజేపీ, వారణాసిలో ఓటమిని ఎందుకు మోదీకి వ్యతిరేకంగా చూడదని ప్రశ్నించారు. లక్నో నుంచి పట్నా వరకు బీజేపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయని, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సొంత ప్రాంతమైన గోరఖ్పూర్లో కేవలం 307 ఓట్ల మెజారిటీతో గెలవడమే దీనికి నిదర్శనమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మూడంకెల సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీయేతర శక్తులకు ప్రజా మద్దతు పెరుగుతోందని, ఆయనే తదుపరి ప్రధాని అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ‘ఓట్ల దొంగతనం’ను నిరసిస్తూ నవంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన చేపట్టనున్నామని, జాబితా నుంచి తొలగించిన 13.3 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నవంబర్ 1న ఢిల్లీలో ఇండియా కూటమి భారీ నిరసన..

వెనక్కి తగ్గేది లేదన్న ఖర్గే

- రామ్లీలా మైదానంలో భారీ కార్యక్రమం- నిరసన వాయిదా ఉండదన్న మల్లికార్జున ఖర్గే- ఎస్ఐఆర్లో అక్రమాలు జరిగాయని ప్రతిపక్షాల ఆరోపణ- పండుగల సీజన్ దృష్ట్యా వాయిదా కోరిన వ్యాపార సంఘాలు- ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యమన్న రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,అక్టోబర్,29:ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు. పండుగల సీజన్లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్ గాంధీని కోరాయి. పెద్ద ఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతో పాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టం చేశారు. మరోవైపు లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా నిరసనలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మార్చ్ ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఓట్ల చోరీని అడ్డుకోవడం, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసమని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా విద్యార్థి సంఘాలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్య స్ఫేచ్ఛలు, వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కులు ముప్పును ఎదుర్కొంటున్నాయని ఆయన ఆరోపించారు. నవంబర్ 1న దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఢిల్లీకి తరలివచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతకుముందు రోజు, అంటే అక్టోబర్ 30న, ‘మాక్ పార్లమెంట్’ నిర్వహించనున్నట్లు ఖర్గే వెల్లడించారు.

రెబెల్స్పై వెంటనే వేటు వేయండి

పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ



అమరావతి,అక్టోబర్,29:పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్చార్జ్గా ఉన్న జిల్లాల బాధ్యతలను కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

కేటీఆర్పై వ్యక్తిగత వ్యాఖ్యలను

ఉపసంహరించుకుంటున్నా: కొండా సురేఖ



హైదరాబాద్, అక్టోబర్ 29: బీఆర్ఎస్ నేత కేటీఆర్పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన అంశంపై ఎమ్మెల్యే కొండా సురేఖ స్పందించారు. కేటీఆర్పై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. విపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. అయితే.. ఆ సందర్భంలో కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ విమర్శలు చేసే సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై స్పందిస్తూ తన వైఖరిని వెల్లడించారు. కేటీఆర్ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల వెనుక వ్యక్తిగత దురుద్దేశం లేదని పేర్కొన్నారు. కేటీఆర్తో పాటు ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలని గానీ.. వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలని గానీ తనకు ఎలాంటి ఉద్దేశం లేదని కొండా సురేఖ తెలిపారు. తన వ్యాఖ్యల వల్ల వారు నొచ్చుకుని ఉంటే చింతిస్తున్నానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గతంలో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. విపక్షంపై విమర్శలు చేసే క్రమంలో కొన్ని వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని ఆమె చేసిన ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

నిమ్స్లో అవినీతిపై ఉక్కుపాదం..

ఏసీబీ అధికారుల ముమ్మర తనిఖీలు

హైదరాబాద్, అక్టోబరు 29 నిమ్స్ ఆస్పత్రిలో ఏసీబీ అధికారులు గురువారం విస్తృతంగా సోదాలు నిర్వహించారు. హాస్పిటల్లో పదిమంది ఏసీబీ అధికారులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. నిమ్స్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ మెడికల్ స్టోర్స్ క్యాంటీన్తో పాటు మెడికల్ స్టోర్స్ నుంచి పెద్దఎత్తున లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. క్యాంటీన్లో నుంచి రూ.50 లక్షల వరకు లంచాల రూపంలో వెళ్తున్నట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే నిమ్స్లో భారీ అవినీతి వెలుగు చూసినట్లు సమాచారం. నిమ్స్ పరిపాలనా విభాగంలో రికార్డులను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు, నిమ్స్ క్యాంటీన్లో నలుగురు ఏసీబీ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సర్జికల్ స్టోర్లో మందులు, పరికరాల నిల్వలను నలుగురు డ్రగ్ ఇన్స్పెక్టర్ల బృందం తనిఖీ చేస్తోంది. ఏకకాలంలో ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు రైడ్స్ చేస్తున్నారు. తనిఖీల అనంతరం రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. కీలక స్థానాల్లో ఉన్న కొంతమంది అధికారులకు మెడికల్, సర్జికల్ స్టోర్స్ క్యాంటీన్లో నుంచి లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై కూడా ఏసీబీ అధికారులు దృష్టిసారించినట్లు తెలుస్తోంది.



హైదరాబాద్లో భారీ రేషన్ బియ్యం స్కాం..

పాలిష్ చేసి బ్రాండెడ్ పేర్లతో విక్రయాలు



హైదరాబాద్, అక్టోబర్ 29: భాగ్యనగరంలో భారీ రేషన్ బియ్యం స్కాం వెలుగులోకి వచ్చింది. రేషన్ బియ్యానికి పాలిష్ చేసి బయట మార్కెట్లో అమ్మేస్తున్న మాఫియా గుట్టు బయటపడింది. హైదరాబాద్లో పలు రైస్ డిపోలపై సివిల్ సప్లైస్ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో పాలిష్ చేసిన బియ్యానికి కార్పొరేట్ బ్రాండింగ్ ఇస్తూ అధిక ధరలకు బియ్యాన్ని అమ్ముతున్న ముఠాను గుర్తించారు. బహిరంగ మార్కెట్లో రేషన్ బియ్యాన్ని రూ.80 నుంచి రూ.100 అమ్ముతున్నట్లు తెలుస్తోంది.పలు బ్రాండెడ్ కంపెనీల పేర్లతో సన్న బియ్యాన్ని ఈ మాఫియా అమ్మేస్తున్నట్లు సివిల్ సప్లైస్ అధికారులు గుర్తించారు. కర్మన్ఘాట్లోని రైస్ డిపోలపై సివిల్ సప్లై శాఖ, విజిలెన్స్ అధికారులు టీమ్స్ ఆపరేషన్ నిర్వహించగా.. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువగా ధరకు కొనుగోలు చేసి.. సన్న బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు తనిఖీలో వెల్లడైంది. దీంతో పలు రైస్ దుకాణాలలో శాంపిల్స్ను అధికారులు సేకరించారు. అయితే కర్మన్ఘాట్లో సివిల్ సప్లైస్ అధికారుల రాకతో పలువురు వ్యాపారులు షాపులను బంద్ చేసుకొని పరార్ అయినట్లు తెలుస్తోంది.

మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో..



న్యూఢిల్లీ,అక్టోబర్,29:భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో కీలక ప్రయోగానికి సిద్ధమైంది. అంతరిక్ష పరిశోధనా రంగంలో స్వదేశీ సాంకేతికను మరింత బలోపేతం చేసేదిశగా ఇస్రో మరో ప్రయోగానికి సర్వసన్నద్ధమైంది. దేశీయ ఉపగ్రహ నేవిగేషన్ వ్యవస్థ నావిక్ కు అదనపు సామర్థ్యాన్ని అందించే ఎన్వీఎస్-03 ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్నారు. ఈ నెల 30న అంటే శుక్రవారం రాత్రి 11.51 గంటలకు జీఎస్ఎల్వీ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం చేపట్టనుంది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్డౌన్ ఇవాళ రాత్రికి ప్రారంభం కానుంది.

జడ్జి అనుచిత ప్రవర్తన..

కోర్టులో లాయర్ల విధ్వంసం

అలహాబాద్: అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదులు విధ్వంసం సృష్టించారు. న్యాయమూర్తి అజయ్ భనోట్ కోర్టు రూములోని కుర్చీలు, బల్లలు సహా ఫర్నిచర్ను ధ్వంసం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓ న్యాయవాదిని ఆ జడ్జి అవమానించారని వారు ఆరోపించారు. జడ్జికి వ్యతిరేకంగా నినా దాలు చేస్తూ కోర్టు కార్యకలాపాలకు అంతరాయం కలిగించారు. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తి అరుణ్ భన్సాలీ జోక్యం చేసుకోవాలని హైకోర్టు బార్ అసోసియేషన్ లేఖ రాసింది. కాగా, నిరసనలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజీ పరిశీలించాలని, బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జడ్జి అరుణ్ కుమార్ సింగ్ దేశ్వాల్ సూచించారు.



17వ,రోజుకు చేరుకున్న ఉద్యోగుల రిలే దీక్షలు

-ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు...

-డిమాండ్ల సాధనకై ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నిరవధిక సమ్మె...

-నారాయణపేట జిల్లా కేంద్రంలో నిరవధికంగా కొనసాగుతున్న సమ్మె...

నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం టీజీ ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి నారాయణపేట జిల్లాలో 17 వ,రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం గౌరవ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలందిస్తూ ఆరోగ్య శాఖలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేకపోవడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు, ప్రజలకు వైద్య సేవలు అందించడం,ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని వివరించారు.సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి,తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి,న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.ఎన్నో



ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఎన్‌హెచ్‌ఎం యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి వెంకట రమణ,కోశాధికారి రాఘవేందర్,సభ్యులు నరసింహారావు సగరి, మోనేష్ చారి,తిరుపతి, శ్రీలత,అర్చన,ఐశ్వర్య,నవ్య దీప్తి,శ్వేత శ్రీ,రామస్వామి, వినోద్,గాయత్రి, అజారుద్దీన్, ఆశబి,రామేశ్వరి,అపర్ణ, నాగజ్యోతి,పుష్ప, సుమిత్ర, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

-పరీక్షల నిర్వహణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి... -ఎస్ఎఫ్ఐ డిమాండ్... -లేనిపక్షంలో పాలమూరు యూనివర్సిటీని ముట్టడిస్తాం... -ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్,జిల్లా కార్యదర్శి పవన్ కుమార్...

నారాయణపేట,(డీకే చాటింపు): పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నవంబర్ 6 నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు విడుదల చేసిన షెడ్యూల్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్, జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట సూర్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన సెమిస్టర్ పరీక్షలను కేవలం నాలుగు నెలల్లోనే నిర్వహించాలనే నిర్ణయం విద్యార్థులపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సిలబస్ పూర్తి స్థాయిలో బోధించకుండా,పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన సమయం ఇవ్వకుండా పరీక్షలు నిర్వహించడం విద్యార్థుల విద్యా ప్రయోజనాలకు విరుద్ధమన్నారు.ముఖ్యంగా మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఇంకా రోల్ నంబర్లు కేటాయించకముందే పరీక్ష ఫీజులు చెల్లించాలని కోరడం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సమాచారం, సౌకర్యాలు కల్పించకుండా పరీక్షల ప్రక్రియను వేగవంతం చేయడం సరికాదన్నారు. యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి నవంబర్ 6 నుంచి పరీక్షలు నిర్వహించాలనే నిర్ణయాన్ని



వెనక్కి తీసుకోవాలని, సిలబస్ పూర్తిచేసి విద్యార్థులకు తగిన ప్రిపరేషన్ సమయం ఇచ్చిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా అధికారులు మొండిగా వ్యవహరిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు.విద్యార్థి సంఘాలతో చర్చించి న్యాయబద్ధమైన పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల విద్యా హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

కమలమ్మ నేత్ర దానంతో ఇద్దరి అందులకు చూపు ప్రదానం



హనుమకొండ డీకే చాటింపు న్యూస్ హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామ నివాసి ఆకుల కమలమ్మ 85 సంవత్సరాలు అనారోగ్య సమస్యలతో మరణించగా,వారి కుమారులు ప్రసాద్,శ్రీధర్, కూతుళ్లు,కుటుంబ సభ్యులు సమాజ హితం కోరి, నేత్రదానం చేయడానికి అంగీకరించగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ నరేందర్ ద్వారా నేత్రదానం సేకరణ చేయనైనది.అనంతరం కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపునిద్దాం నేత్ర వైద్య విద్యకు తోడ్పడుదాం సామాజిక బాధ్యతను నెరవేర్చుకుందామని అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు.ఇతర వివరాలకు 8790548706, 9490133650 సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు , అసోసియేషన్ గ్రామ అధ్యక్షులు సుజాత, ఉపాధ్యక్షులు రాజమణి, తెలంగాణ నేత్ర, అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కౌన్ రెడ్డి మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి , చీఫ్ అడ్వైజర్ ఇంజనీర్ రవీందర్,ఈసీ మెంబర్ భండ సాయిరెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ మోర్చాల కమిటీ అధ్యక్షులను ప్రకటించి నియామక పత్రాలు అందజేత

మహేశ్వరం, (డీకే చాటింపు) రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ సూచన మేరకు జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ లో 58 ప్రశాంతి హిల్స్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శులు ధ్యాసని తిరుపతిరెడ్డి. ఇంద్రవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మోర్చాల కమిటీ అధ్యక్షులను ప్రకటించడం జరిగింది...

1.బీజేవైఎం.ప్రెసిడెంట్. మన్యం రవీందర్ రెడ్డి.
2. ఓ బి సి మోర్చా .ప్రెసిడెంట్.
పోలోజు రవీంద్ర చారి..
3.మహిళా.మోర్చా.ప్రెసిడెంట్. ఉమాదేవి.
4. కిసాన్ మోర్చా ప్రెసిడెంట్.
లిక్కి కృష్ణారెడ్డి.
5. ఎస్టి మోర్చా ప్రెసిడెంట్. వి. బాలు నాయక్
6. ఎస్సీ మోర్చా . ప్రెసిడెంట్. బొల్లు శ్రీనివాస్ దాస్.
7. మజ్దూర్ మోర్చా ప్రెసిడెంట్ తల కంటి శ్రీనివాస్ రెడ్డి..
8. సోషల్ మీడియా కన్వీనర్. కొండ్రు దేవా.

ని ప్రకటించి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కీసర హరినాథ్ రెడ్డి మురళి చారి గారు. రఘు ప్రశాంత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.. అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ గారు మరియు అందెల శ్రీరాములు యాదవ్ సూచనల మేరకు ఈరోజు 15 డివిజన్లో వివిధ మోర్చల అధ్యక్షులను ప్రకటించడం జరిగింది మనమందరం పుట్టే డివిజన్లో రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్లో భారతీయ జెండా పార్టీ జెండా ఎగురవేయాలని డివిజన్లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి వారి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పని చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పార్టీ ఏ కార్యక్రమం వచ్చినా అందరం కలిసి మెలిసి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు వివిధ మో ర్చాల అధ్యక్షుల కి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది



జనగామను కరువు మండలంగా

ప్రకటించాలి : యాసారపు కరుణాకర్





జనగామ అక్టోబర్ 29 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాలలో జిల్లా కేంద్రమైన జనగామ మండలం లేకపోవడంతో ఇక్కడి ప్రజలు,రైతులు తీవ్రంగా నష్ట పోతారని మాదిగ మేధావుల ఫోరం జనగామ జిల్లా కోఆర్డినేటర్ యాసారపు కరుణాకర్ అన్నారు. గురువారం జనగామలో ఆయన మాట్లాడుతూ ఎల్ నినో వల్ల వర్షాలు లేక జనగామ మండలంలో ఒక్క చెరువు కూడా నిండలేదని అన్ని గ్రామాలలో ఉన్న చెరువులు నీరు లేక ఎండిపోయాయన్నారు. జనగామ మండలంను కరువు ప్రాంతంగా ప్రకటించుకుంటే దశ ల వారీగా అన్ని గ్రామాల రైతులు,ప్రజలతో,ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు.దానిలో భాగంగా త్వరలో రైతు సంఘం నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం.

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వచ్చే వారంలో అన్ని గ్రామాలలో ఉన్న చెరువులు సందర్శించడం జరుగుతుందన్నారు.కరువు మండలంగా ప్రకటించక పోవడం వల్ల జనగామ మండల ప్రజలు సాగు,త్రాగు నీరుకు ఇబ్బందులు పడతారని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే ప్రోత్సాహకాలు కోల్పోతారన్నారు.

మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి

రోడ్డు నంబర్లు 2, 8లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ మరమ్మతులు

కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ చొరవతో సమస్యకు పరిష్కారం

ఎల్బీనగర్, అక్టోబర్ 29(డీకే చాటింపు) కర్మన్‌ఘాట్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ అభివృద్ధికి కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ నిరంతరం కృషి చేస్తున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మాధవ నగర్ కాలనీలోని రోడ్డు నంబర్లు 2, 8లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ అస్తవ్యస్తంగా మారడంతో పాటు ఎలుకలు డ్రైనేజీ పైపులను తొలిచేయడం వల్ల మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతున్న సమస్యను గోపాల్ ముదిరాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (నవీఐూదీ) మేనేజర్ భవ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి ముదిరాజ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ సహకారంతో మ్యాన్‌హోల్స్‌కు ప్లాస్టరింగ్‌తో పాటు బెంచ్ వర్క్ మరమ్మతులు చేపట్టారు. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి గోపాల్ ముదిరాజ్ నిరంతరం అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన చొరవపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టిన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులకు మాధవ నగర్ కాలనీ తరపున అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి అధికారులు ఇదే విధంగా సహకరించాలని కోరారు.



ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ (డీకే చాటింపు) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లిలిప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ((ప్రజా కేర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న కల్లెం నవజీవన్ రెడ్డి ఆసుపత్రి నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. బంజారా కాలనీతో పాటు హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ముఖ్యంగా స్థానిక ప్రాంతాల్లోనే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణలో ఈ ఆసుపత్రి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని కల్లెం నవజీవన్ రెడ్డి గారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ అన్న మిత్రబృందం సభ్యులు పాండల శ్రీధర్, బద్దం రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకుకు జంజ్య నాయక్, బాలు నాయక్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం కార్యా క్రమం

నిర్వహించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు):పోలీస్ అమరవీరుల సంస్మరణ దినముల సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) నేడు పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు రక్తదాన శిబిరం కార్యాక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామా బాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య ,హాజరయ్యారు. పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ సిబ్బంది చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందని, ప్రమాదా ల్లో తీవ్రంగా గాయపడి న వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ప్రతీ ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమ వంతు సహాయముగా రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక కార్యక్రమం అని ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. మీరు ఒకరి ప్రాణం కాపాడి నవారు అవుతారని తెలియజేశారు. ఈ రక్తదానం చేయడం ద్వారా మనం ఎందరికో కొత్తజీవం అందించిన వారు అవుతారు అని అన్నారు.రక్తదాన శిబిరంలో దాదాపు 155 యూనిట్ల రక్తాన్ని సేకరించాడం జరిగింది.రక్తదాన శిబిరంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) ఎన్.శుభం ప్రకాష్ , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ చైర్మన్ పోతంకర్ లక్ష్మీనా రాయణ , వైస్ చైర్మన్ డా. శ్రీను నాయక్ ,మెడికల్ ఆఫీసర్ డా రవీంద్రనాథ్ సూరి , యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా. సరళ , నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , మరియు రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు , ఎం.టి.ఓ , సీ.ఐలు ఆర్.ఎస్.ఐలు , ఎస్సైలు , మరియు పోలీస్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,అక్టోబర్,30, 2026

ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం..!

దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రెడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం. 1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లను ఏకకాలంలో పాలించాయి. లోక్‌సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంపై లోక్‌సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్‌ను పాలించాయి. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది.కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపోయింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టి ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యుమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు.



రైతు రుణాల వడ్డీ మాఫీ చేయాలి రీ షెడ్యూల్

చేయాలని ఏఐకేఎం ఎస్ డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు): నిజామాబాద్ రూరల్ మండలంలోని కాలూర్ గ్రామం లో ఏ ఐ కే ఎం ఎస్ మండల కార్య కర్తల సమావేశం జరిగింది.ఈ సమావే శంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఎలినోనో ప్రభావంతో రాబోయే (రబీ సీజన్) కాలాన్ని ఎదుర్కోవడానికి గాను ఈ క్రింది చర్యలు చేపట్టాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేసారు. ఖరీఫ్ లో రైతులు తీసుకున్న రుణాల వడ్డీని మాఫీ చేస్తూ రుణాలను వాయిదా వేసి రీ షెడ్యూల్ చేయాలిఅని అన్నారు. రబి సీజన్ లో వరికి బదులు ఆరుతడి పంటలవైపు రైతులని మళ్లిశీచాలి,పొద్దు తిరుగుడు, శెనిగేలు , మక్కజొన్న, జొన్న, మినుములు, పెసర్లు, ఆవాలు,కుసుమ తదితర పంటలకు ఎస్సీ ఎస్టీ రైతులకు ఉ చితంగాను, మిగిలిన రైతులకు 80% సబ్సి డీతో అందించాలని కోరారు.ప్రభుత్వం మొత్తమే పంటలు వేయ్య వద్దంటే క్రాఫ్ హాలీడే ప్రకటిస్తే ఒక ఎకరానికి 10వేల రూపాయలు ఇవ్వాలి అని కోరారు. నీటి నిల్వలను పెంచుకో నెందుకు గాను, కాలువ, చెరువు, కుంటలు, చెక్ డ్యామ్ లు (కరువు నిధులతో)నిర్మించాలి. కరువు మండలాలు ప్రకటించని ప్రాంతాలలో రైతులు పంటలు వేసుకునేం దుకుగాను సెల్ఫ్ డెకరేషన్ ఏమి ఇవ్వనవసరం లేదు. ఇంకా కరువు ఉన్న మండలాలు ఉంటే వాటిని కూడా కరువు ఉంటే గనుక కరువు మండలాలుగా ప్రకటించాలి.కరువును ఎదుర్కోవడానికి గాను లేదా కరువు నివార ణకు ప్రభుత్వాల వద్ద ఉన్న విపత్తు నిధులను ప్రకటించి వాటిని వాడుకోవాలి.కరువు లో అన్ని రకాల ప్రజలను ఆదుకోవడా నికి గానూ రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న బియ్యం ఒక్కొక్కరికి 6 కిలోలకు బదులు 10 కిలోలు ఇవ్వాలి . దీనితో పాటు నిత్యవసర సరుకులు మంచినూనె,పప్పులు , కారం, చింతపండు, సబ్బులు, తదితర 9 రకాల సరుకులు అందజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పనులను 200 రోజులకు పెంచుతూ రోజు కూలి 700రూపా



యలు ఇవ్వాలి.పశు గ్రాస నివారణకై గడ్డి విత్తనాలు, దానాలు ఎస్సీ,ఎస్టీ రైతులకు ఉచితంగాను మిగతా రైతులకు 80% సబ్సి డీపై అందించాలి. పాడి పశువులు గొర్రె, మేక, రైతులను ఆదుకోవాలి, యంత్ర లక్ష్మీ లో కూడా 80% సబ్సిడీతో యంత్రాలు,వాటి పనిముట్లు రైతులకు అందజేయాలి.రైతులను రుణ విముక్తులు చేయడానికి గాను రుణ ఉ పశమన చట్టాన్ని అమలు చేయాలి,ఆగిపోయిన మంచిప్ప 21 ప్యాకేజ్ పనులకు తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చెయ్యాలి,మూతపడిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీ, సారంగాపూర్ ఎన్ని ఎస్ఎఫ్ ఫ్యాక్టరీలను తెరిపెంచి, రైతులను చెరుకు పంట వైపు మళ్లించాలి,జిల్లాలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యో గులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించా లి అని ప్రభుత్వంను కోరారు.సమావేశంలో మండల నాయకులు కత్తుల సాయిలు, వేల్పుల రవి, కే రజిత, సరికేలా సాయిలు, హైమత్ బి, కొప్పుల గంగామణి, పి మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో నిజాయితీ, పారదర్శకత ప్రతి ఉద్యోగి బాధ్యత

జగిత్యాల కలెక్టరేట్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమం





జగిత్యాల, అక్టోబర్29,(డీకే చాటింపు) విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అవగాహన సమావేశం, సమగ్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి ప్రసూనాంబ, అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలకు నిబంధనల మేరకు సకాలంలో సేవలందించాలని, విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి అధికారి, ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని పేర్కొన్నారు. అవినీతి నివారణ కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, అధికారులు, ఉద్యోగులు, ప్రజల సమష్టి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని వివరించారు. కార్యాలయాల్లో పారదర్శక విధానాలను పాటించడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించడం, దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించడం ద్వారా మెరుగైన పాలన అందించవచ్చని తెలిపారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ మహేందర్ రెడ్డి, సీఐ ప్రేమ్ అవినీతి నివారణ, ఉద్యోగుల నైతిక బాధ్యతలు, విధుల నిర్వహణలో పాటించాల్సిన విలువలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు తావివ్వకుండా చట్టానికి లోబడి విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమగ్రత ప్రతిజ్ఞ చేశారు. నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, అవినీతిని నిరోధించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలి:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

-హైదరాబాద్ -రంగారెడ్డి -మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.- డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,

ఎల్బీనగర్ (డీకే చాటింపు) ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,జహీర్ ఖాన్,పాండుగౌడ్,రూపసింగ్,అనురాధ,వద్మ ,విజయలక్ష్మి,రాజు,లింగేశ్వర్,శశి,భాస్కర్,శీను తదితరులు పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా కాలేజీ అడ్మిషన్స్ చేపడుతున్న రేసునెన్స్ కాలేజీ యాజమాన్యం పైచర్యలు తీసుకోవాలి

తెలంగాణ స్టూడెంట్స్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శుల డి ఐ ఈ ఓ కు ఫిర్యాదు

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లాలో అసలు ఎలాంటి అనుమతులు లేకుండా కనీస భవనం కూడా లేకుండా 2027-2028 విద్యా సంవత్సరానికై జూనియర్ కాలేజీ అడ్మిషన్లు చేస్తున్న టువంటి రేసునెన్స్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారికి రవి కుమార్ కుజిల్లా కార్యదర్శి జ్వాల వినతి పత్రం ఇవ్వడం జరిగింది .రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల. మాట్లాడుతూ అసలు ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ ప్రక్రియ చేయడం ఏమిటని అంతేకా కుండా ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ పూర్తికావాడానికి ఇంకా 6 నుంచి 7 నెలల సమయం ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి అవ్వకుండానే తర్వాత సంవత్సరానికి జూనియర్ కళాశాల అడ్మిషన్స్ చేయడం దారుణమని ప్రభుత్వ కళాశాలలకు అదే విధంగా స్థానిక ప్రైవేటు కళాశాలలకు తీవ్ర అన్యాయం జరుగు తుందని వారు అసలు విద్యాశాఖ నుంచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఎలాంటి లేకుండా ఇంత విచ్చల విడిగా అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడం ఏమిటని తక్షణమే ఆ యాజమాన్యాన్ని సంప్రదించి వారిపై కఠిన చర్యలు తీసుకొని కళాశాల భవనము భవనం లేకుండానే ఇంటర్మీడియట్ నుంచి గుర్తింపు వచ్చిన తర్వాతనే అడ్మిషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ అంశంపై జిల్లా కలెక్టర్ని కలుస్తా మని అవసరమైతే బోర్డ్ ఆఫ్ ఇంటర్మీ డియట్ కు వెళ్లి ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవా ల్సిందిగా డిమాండ్ చేశారు.



నవంబర్ 1న మాదిగ మహారాజుల శోభా యాత్ర



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు):నిజామాబాద్ నగరం లో నవంబర్ 1న జరిగే మాదిగ మహారాజులఆది జాంబవ శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మహారాజు లందరూ తరలిరావాలని జిల్లా మాదిగ సంఘం పిలుపునిచ్చింది. ముఖ్యఅతిథిగా విశారదన్ మహారాజ్ పాల్గొంటారని మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు నాగేశ్వర రావు మహారాజ్ తెలిపారు. శోభాయాత్ర కంటేశ్వర్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమ వుతుందని పూలాంగ్ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగుతుం దని అక్కడే బహిరంగ సభ జరుగుతుందని ధర్మ సమాజ్ జిల్లా అధ్యక్షులు సుమన్ మహారాజ్ నాయకులు సంతోష్ మహారాజ్ ప్రేమమహారాజ్ ,సుదర్శన్ మహారాజ్,వేణు మహారాజ్ తదితర సభ్యులు వివరించారు.

31న ఏం పి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి కమిటీ(దిశ) సమావేశం

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (డీకే చాటింపు) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 31న (శనివారం) ఉదయం 10.30 గంటలకు నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్న తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథ కాలు, అభివృద్ధి కార్య క్రమాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, సంబంధి త శాఖల అధికారులు సకాలంలో విచ్చేయా లని కోరారు.

ఆత్మ ఆధ్వర్యంలో క్షేత్ర పాఠశాల...



బెల్లంపల్లి (డికే చాటింపు) గురజాల గ్రామంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం వరి పంటలో చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతులను వివరించారు రైతులు మరియు అధికారులు పొలంలో తిరిగి వివిధ రకాలైనటువంటి చీడపీడలను మరియు తెగులను గుర్తించి వాటి గురించి వివరంగా చర్చించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ద్వారా రైతులు విద్యార్థుల వలె పొలంలో పూర్తిస్థాయిలో శిక్షణ మరియు అవగాహన పొందారని బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దల ప్రేమ్ కుమార్ తెలిపారు రైతులు ఉత్సాహంగా పాల్గొని పంట యాజమాన్య పద్ధతులను తెగులు నివారణ పద్ధతులను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏఈఓ సిహెచ్ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

సనాతన రిక్రూట్మెంట్ - సెల్యూషన్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం...

బెల్లంపల్లి (డికే చాటింపు)పట్టణం లోని సనాతన రిక్రూట్మెంట్ ఎసెల్యూషన్ సాఫ్ట్ వేర్ సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరం లో జిల్లా రెడ్ క్రాస్ కమిటీ సహకారం తో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సనాతన డైరెక్టర్ కీర్తన మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్థులకు ఈ రక్త దాన శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మొత్తం 60యూనిట్లు రక్తం సేకరించబడిందని తెలిపారు ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, గజ్జెల్లి మోహన్, స్వచ్ఛంద ప్రతినిధులు రాజేందర్, లక్ష్మీనారాయణ, కంపెనీ ఉద్యోగులు, పాల్గొన్నారు.





17 వ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు):నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న సిబ్బంది గత 17 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం మొండి వైఖరిగా వ్యవహరించడం పట్ల ఉద్యోగస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం న్యాయమైన కోర్కెలు తీర్చాలని ప్రధాన డిమాండ్ అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

డైరక్ట్ ఎన్నికలతో ఇబ్బందులేనా?

నెల్లూరు, : కూటమి ప్రభుత్వం మున్సిపల్ చట్టాలకు సవరణలు చేస్తూ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్‌లను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించడం వైసీపీ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తోంది. పరోక్ష ఎన్నికల విధానంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలిపించుకుని, అనంతరం రాజకీయ సమీకరణాలతో , క్యాంప్ రాజకీయాలతో మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి , కనీసం గట్టి పోటీ ఇవ్వడానికి అవకాశముండేది. వార్డుల వారీగా పరిమిత శక్తిని ఉపయోగించి కొన్ని స్థానాలు గెలిచినా పార్టీ ఉనికి ఉందనే '' సంకేతాలు ఇచ్చే అవకాశం దక్కేది. అయితే, నగర లేదా పట్టణ స్థాయి మొత్తాన్ని ఒకే నియోజకవర్గంగా భావించి జరిగే ఈ ప్రత్యక్ష పోరులో విజయం సాధించాలంటే విస్తృతమైన ప్రజాదరణతో పాటు సమగ్రమైన యంత్రాంగం అవసరం. ఇది ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి అతిపెద్ద సమస్యగా మారింది.

తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు

యాసంగిలో వరి సాగు వద్దని రైతులకుసూచిం చినప్రభుత్వ సలహా దారు సుదర్శన్ రెడ్డి

మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులకు రూ. 42 కోట్లు కేటాయించామని వెల్లడి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29 (డీకే చాటింపు) : ఎల్ నినో ప్రభావంతో విపత్కర పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో జిల్లా వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళి కాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుద ర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే వేసవి సీజన్ ముగిసే వరకు కూడా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి హాబి టేషన్ కు రక్షిత మంచి నీరు సరఫరా జరిగేలా ముందస్తుగానే సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని అన్నారు. తీవ్ర వర్షాభా వం, భూగర్భ జలాలు గణనీయంగా పడిపో తున్న దృష్ట్యా రబీలో వరి పంటకు సాగు నీరు అందించే పరిస్థితి లేనందున వరి వేయ వద్దని రైతులకు హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్, వ్యవ సాయం, ఉద్యానవన, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరా, పశుగ్రాసం, యాసంగి పంటల సాగు, ఆర్ఓబీ ల నిర్మాణ పనుల పురోగతి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాల పనులు, నిజామాబాద్ కార్పొ రేషన్ సహా బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణా లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాన తాగునీటి వనరులుగా ఉపయో గపడుతున్న నిజాం సాగర్, శ్రీరాంసాగర్ జలాశయాలలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తాగు నీటి అవసరాల కోసమే వినియోగిం చాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు యాసంగిలో తక్కువ నీటి అవసరం ఉండే కూరగాయలు, పప్పు దినుసులు వంటి పంటలు విత్తుకోవాలని కోరారు. ఆరుతడి పంటలకు కూడా అవసరం మేరకే సాగు నీరు వినియోగించు కునేందుకు వీలుగా రైతుల ప్రయోజనాల కోసం అన్ని మండలా లకు సబ్సిడీపై రెయిన్ గన్స్ మంజూరు చేయా లని నిర్ణయించామ న్నారు.ఒక్కో యూనిట్ ధర 24 వేలు ఉండగా, అందులో 8 వేలు చెల్లిస్తే మిగతా మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ కింద భరిస్తుం దని తెలిపారు. కాగా, మూగజీవాలకు కూడా పశుగ్రాసం కొరత, నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని, పశు గ్రానం విత్తనాలు సబ్సిడీపై అందించాలని అధికా రులకు సూచించారు.జలాశయాలలో నిలువ ఉన్న నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలకు ఉపయోగించేలా ప్రణా ళిక రూపొందించాలని అన్నారు. అవసరమైన చోట పైప్ లైన్ల మరమ్మ తులు చేపట్టి లీకేజీలు లేకుండా చూడాల న్నారు. తాగునీటి సర ఫరాకు ఉపయోగపడు తున్న చెరువులను పూర్తి స్థాయి నీటి నిల్వలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవా లని ఆదేశించారు. కొత్తగా బోర్లు తవ్వించ కుండా, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో కొనసాగు తున్న మంచి నీటి ట్యాంకుల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని సూచిం చారు. అవసరమైతే కూలీల సంఖ్యను పెంచాలని అన్నారు. యంచ వద్ద గల న్యాల్కల్ పంప్ హౌజ్ ద్వారా నిర్దేశిత గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించా లని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చుక్క నీరు వృధా కాకూడదని, అదే సమయంలో ఎక్కడైనా దాహార్తి సమస్య తలెత్తితే సంబంధిత అధికా రులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు.

ఆర్.ఓ.బీ ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ఇదిలాఉండగా, మాధవనగర్, అర్సపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాధవ నగర్ ఆర్ఓబీ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 13 విడతలలో రూ. 42 కోట్ల నిధులు కేటాయించిందని వివ రించారు. అర్సపల్లి ఆర్ఓబీ కి కూడా రూ. 11 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని వెల్లడిం చారు. అయినప్పటికీ కొంత మంది నాయకు



లు అవగాహన లేకుం డా తప్పుదు ప్రచారం చేస్తున్నారని దుయ్య బట్టారు. ప్రజల సౌక ర్యార్థం ఆర్ఓబీ ల నిర్మాణాలను నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు, కాంట్రాక్టు సంస్థ ప్రతి నిధులకు గడువు విధించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎక్కడ కూడా నీటి వృధా జరుగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, రక్షిత నీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనిసూచించారుసమస్యాత్మక ప్రాంతా లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్త కుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమ త్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహ న కల్పించాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ అధికా రులు ప్రవీణ్, అరవింద్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు స్వప్న, రాకేష్, పబ్లిక్ హెల్త్ ఈ.ఈ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ మోర్చాల కమిటీ అధ్యక్షులను ప్రకటించి నియామక పత్రాలు అందజేత



మహేశ్వరం, (డీకే చాటింపు) రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్ సూచన మేరకు జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ లో 58 ప్రశాంతి హిల్స్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ప్రధాన కార్యదర్శులు ధ్యాసని తిరుపతిరెడ్డి. ఇంద్రవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మోర్చాల కమిటీ అధ్యక్షులను ప్రకటించడం జరిగింది...

1.బీజేవైఎం.ప్రెసిడెంట్. మన్యం రవీందర్ రెడ్డి.
2. ఓ బి సి మోర్చా .ప్రెసిడెంట్.
పోలోజు రవీంద్ర చారి..3.మహిళా.మోర్చా.ప్రెసిడెంట్. ఉమాదేవి.
4. కిసాన్ మోర్చా ప్రెసిడెంట్.
లిక్కి కృష్ణారెడ్డి.
5. ఎస్టి మోర్చా ప్రెసిడెంట్. వి. బాలు నాయక్
6. ఎస్సీ మోర్చా . ప్రెసిడెంట్. బొల్లు శ్రీనివాస్ దాస్.
7. మజ్దూర్ మోర్చా ప్రెసిడెంట్ తల కంటి శ్రీనివాస్ రెడ్డి..
8. సోషల్ మీడియా కన్వీనర్. కొండ్రు దేవా.
ని ప్రకటించి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కీసర హరినాథ్ రెడ్డి మురళి చారి గారు. రఘు ప్రశాంత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.. అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్

గుజ్జ సత్యంకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి

సామాజిక, చేనేత, విద్యా, వైద్య రంగాల ప్రతినిధుల విజ్ఞప్తి



(డీకే చాటింపు,హైదరాబాద్): బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యారంగ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న గుజ్జ సత్యం (గుజ్జ సత్యనారాయణ)కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని పలు సామాజిక వర్గాలు, చేనేత, బీసీ సంఘాలు, విద్యా మరియు వైద్య రంగాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ నిబంధనలు, అర్హతలకు అనుగుణంగా ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.గురువారం హైదరాబాద్ కాచిగూడలోని హోటల్ మహారాజాలో 'చేనేత వర్గాల చైతన్య వేదిక' జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ డిమాండ్‌ను ప్రముఖంగా ప్రస్తావించారు.కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ది జగదీశ్, కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ కోశాధికారి పుట్టబత్తిని జ్ఞానేశ్వర్, పద్మశాలి నాయకులు జిల్లా నరేంద్ర, వంగాల బాలరాజ్, గంజి వెంకటేశం, వెంకట్రామయ్య, రాజు పాల్గొన్నారు. సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యదర్శి కేవీ గౌడ్, బీసీ మహిళా నాయకురాలు సోమకవిత తదితరులు హాజరై గుజ్జ సత్యం ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు తెలిపారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ మైనింగ్ విద్యార్థులకు ఆటోక్యాడ్ పై శిక్షణ...



బెల్లంపల్లి(డికే చాటింపు) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బెల్లంపల్లిలో మైనింగ్ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో నిర్వహిస్తున్న వారం రోజుల ఆటోక్యాడ్ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా డీజీఎం వేముల మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. దేవేందర్ మారాం కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆటోక్యాడ్ శిక్షకులు దినకర్ వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు.మైనింగ్ రంగంలో ఆటోక్యాడ్ ప్రాధాన్యత, కంప్యూటర్ ఆధారిత డిజైన్ విధానాలు, వాటి ఆచరణాత్మక అనువర్తనాల గురించి వివరించారు. పరిశ్రమలకు అవసరమైన ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు.

జాతీయ రహదారి నంబర్ 44 చంద్రా యన్‌పల్లి రోడ్డు ఆకస్మిక తనిఖీ

తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని పరి శీలించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 29 (డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిది జాతీయ రహదారి నంబర్ 44 పై ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్నీ నిజామా బాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, గురువారం ఆకస్మికంగా క్షుణ్ణంగా పరిశీలిం చారు. అదే ప్రాంతంలో కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను తనిఖీ చేసి , ప్రమాదా ల నివారణకు తీసుకో వాల్సిన చర్యలపై సంబంధిత అధికా రులకు పలు సూచ నలు చేశారు.ఈ సందర్భంగా ప్రమాదాలు తరచుగా జరుగుతున్న ప్రాంతా న్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ , నేషనల్ హైవే మేనేజర్ (టెక్) రంగారావు , హైవే కాంట్రాక్టర్ బాల్ రెడ్డితో మాట్లాడి కల్వర్టు నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల కారణంగా వాహనాల రాకపో కలకు ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అలాగే జాతీయ రహదారిపై వాహన దారులు వేగాన్ని నియంత్రించుకునేలా తగిన ప్రదేశాల్లో స్పష్టమైన సూచిక బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లోనూ వాహన దారులకు ప్రమాదకర ప్రాంతాలు ముందు గానే కనిపించేలా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. టోల్ ప్లాజా సిబ్బంది



అప్రమత్తంగా ఉంటూ , రహదారిపై ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో సమ న్వయం చేసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖతో పాటు జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ , కాంట్రాక్టర్లు , టోల్ ప్లాజా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచిం చారు.నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ , నేషనల్ హైవే మేనేజర్ రంగారావు , హైవే కాంట్రాక్టర్ బాల్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మలేష్ , డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వినోద్ , ఇందల్వాయి ఎస్ఐ సుమలత , ఇందల్వా యి సర్పంచ్ రఘు , టోల్ ప్లాజా సిబ్బంది , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం మహా ర్యాలీ

కీసర నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ --

డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

ఎల్బీనగర్ (డికే చాటింపు) జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన కీసర నుంచి రాంపల్లి ఎక్స్ రోడ్ వరకు నిర్వహించిన ర్యాలీలిలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దుర్వాసన, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఉపశమనం కలిగించేలా డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే డిమాండ్‌తో ఈ ర్యాలీ నిర్వహించబడింది.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, డంపింగ్ యార్డ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల ప్రజలకు న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు సమిష్టిగా ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ ర్యాలీ చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ లిలిచింతల అరుణ సురేందర్ యాదవ్ గారితో పాటులి బీజేపీ నాయకులు సిద్ధాల ఐలయ్య, పంగ శ్యామ్ కుమార్, బద్దం బాలకృష్ణ గౌడ్, కాలం శెట్టి లయ, నూకల పద్మారెడ్డి,



చంద్రశేఖర్ నరేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు కన్నా యాదవ్, చంద్రశేఖర్ రావుల శ్రీనివాస్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

-జిల్లా విద్యాశాఖాధికారికి తపస్ వినతి...

నారాయణపేట,(డీకే చాటింపు): జిల్లాలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో గురువారం ఓ వినతి పత్రాన్ని సమర్పించారు.2024 డీఎస్సీ ఉ పాధ్యాయుల ప్రొబేషన్ డిక్లరేషన్ త్వరగా పూర్తి చేయాలని కోరారు.విద్యా వాలంటీర్లను వెంటనే నియమించాలని,స్కావెంజర్ల వేతనాలు త్వరగా చెల్లించాలని,విభాగం 2 పుస్తకాలు పాఠశాలకు పంపించాలని డిమాండ్ చేశారు.ఏకరూప దుస్తులు, అభ్యాసన పుస్తకాలు పూర్తిస్థాయిలో పాఠశాలలకు చేర్చాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న భోజన ఇంచార్జి యాదయ్య,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, దత్తురావ్,కేశవ్ పాల్గొన్నారు.



నల్లమల పులికాదు.. నువ్వు చంద్రబాబు దగ్గర పిల్లి : కేటీఆర్



హైదరాబాద్ : ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ అన్నదాతలు గోస పడుతున్నారు. ఆరు గంటలు కూడా కరెంట్ వస్తలేదని అవస్థలు పడుతున్నరు. మీరు మా పక్షాన ఈ ప్రభుత్వంపై కొట్లాడాలె అని మేము ఎక్కడికి వెళ్లిన కోరుతున్నరు. రైతుబంధు వస్తలేదు, కరెంట్ వస్తలేదు, యూరియా దొరుకుతలేదు అని కంటతడిపెడుతున్నరని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఫోన్ కొడితే యూరియా పొలం వద్దకు వచ్చేదని చెబుతున్నరు. కేసీఆర్ ఆనాడే చెప్పారు. మోసపోకండి.. మోసపోతే.. గోసపడ్తం అని.. ఇవాళ అన్నివర్గాల ప్రజలు గోస పడుతున్నరు. పదేళ్లు అయ్యింది కదా, కొత్తవాళ్లను చూద్దాం అని అనుకోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. 50ఏళ్లు ఏ కాంగ్రెస్ రైతులను సావగొట్టిందో అదే కాంగ్రెస్ మళ్లీ వచ్చి నెత్తి మీద కూర్చున్నది. రేవంత్ రెడ్డి ఆనాడే స్పష్టంగా చెప్పిండు.. వెనకటి రోజులు మళ్ల తెస్త అన్నడు. తెచ్చి చూపెట్టిండు, రైతులకు కన్నీళ్లు తెచ్చిండు. సాగునీటి లేని రోజులు, కరెంట్ రాని రోజులు తెచ్చిండు. ప్రజలు మోసం చేసేటోళ్లనే నమ్ముతరు అని ఆనాడే రేవంత్ రెడ్డి చెప్పిండు. సెక్రెటేరియట్ కింద సొరంగం తవ్వుతున్నరు అని దివానా మాటలు మాట్లాడిండు. కేసీఆర్ పెద్ద రాజభవనం కడుతున్నరు, అందులో బంగారు బాత్ రూంలు ఉన్నై అన్నడు. ఇప్పుడు అందులో ఎవరు ఉంటున్నరో మీ అందరికీ తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చే 80 వేల కోట్లు. లక్ష కోట్లు అవినీతి చేసిండ్రు అని చిల్లర మాటలు మాట్లాడిండు. ఆయన అబద్ధాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలని అన్నారు.కాళేశ్వరం మీద కమిషన్ వేసినవ్.. తుస్సుమన్నది కరెంట్ కొనుగోళ్ల మీద కమిషన్ వేసిండు.. తుస్సుమన్నది ఫార్ములా ఈ రేసు మీద కమిషన్ వేసిండు.. అది తుస్సు మన్నది. ఈ బ్యాంకులో నుంచి ఆ బ్యాంకులోకి పైసలు పంపినం.. దానిపై వేసిన విచారణ కూడా తుస్సుమన్నది. ప్రజల మనసు ఖాళీగా ఉంటే, రేవంత్ రెడ్డి చెప్పిన హామీలు గుర్తుకొస్తై.. 420 హామీలు ఏమైనై, గ్యారెంటీలు ఏమైనై అని ప్రజలు నిలదీస్తరని అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నడు. ప్రజల మనసులో ఏదైనా నాటాలె, ఆరు నెలలు దుకాణం నడపాలె.. అని చూస్తున్నడని అన్నారు.సిరిసిల్లకు నిన్న ముఖ్యమంత్రి వచ్చిండు. బీఆర్ఎస్ హయాంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు ఆగిపోయినై. కాంగ్రెస్ హయాంలో మళ్లీ 35 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నరు. ఉన్న బతుకమ్మ చీరలు ఆర్డర్లు ఆగిపోయినై, పిల్లల స్కూలు యూనిఫారమ్ ఆర్డర్లు ఆపేసిండు. చనిపోయిన చేనేత కార్మికులకు 10 లేదా 20 లక్షల పరిహారం ప్రకటిస్తడని ఆశించినా.. కానీ ఏం ప్రకటన లేదు. ఆగిపోయిన నేతన్న బీమా గురించి చెబుతడని అనుకున్నబతుకమ్మ చీరలు ఆపేసిండు.. దాని గురించి చెప్తడని అనుకున్న. నీళ్లిచ్చే మిషన్ భగీరథ బండ్ అయ్యింది. దాని గురించి చెప్తడని అనుకున్నా.. శత్రుదేశం మీద దండయాత్రకు పోయినట్టు పోయిండు.. నల్లమల పులి అంటడు. నాలుగువేల పోలీసులను పెట్టుకుని పోయిండు. నువ్వు నల్లమల పులికాదు.. నువ్వు చంద్రబాబు దగ్గర పిల్లి మా వాళ్లను ఉదయం నుంచే అరెస్టుచేశారు. దుకాణాలన్నీ బంద్ పెట్టించారు. రేవంత్ రెడ్డి చుట్టూ, పోలీసులు తప్ప అక్కడ ప్రజలు లేనే లేరు. న్న మళ్లీ అవే పుక్కిటి పురాణాలు. ముఖ్యమంత్రి ఫ్రస్ట్రేషన్ ఏంటో అర్థమైతలేదు. ముఖ్యమంత్రి, ఆయన అన్నదమ్ములు.. బావమరిది దోచుకుంటున్నారు.. మీ బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి అర్హత లేదు అని అడిగేసరికి, వెయ్యి కోట్ల టెండర్ ఎలా వచ్చిందని అని అడిగే సరికి ముఖ్యమంత్రికి కోపం వస్తుంది. తొమ్మిదో తరగతి ఫెలైన కొండల్ రెడ్డి.. ఏరోస్పేస్ ఇంజనీరు అయిపోయిండు.. 200 కోట్ల విలువ చేసే భూమి 7 కోట్లకు ఎట్ల ఇచ్చినవ్ అని అడిగితే కోపం వస్తుంది. రేవంత్ రెడ్డి అన్నజగదీష్ రెడ్డి వెయ్యి కోట్ల పెట్టుబడి పెడ్త అని అమెరికా నుంచి వచ్చిండు. నిన్నటి దాకా ఏం లేనోళ్లు ఇన్ని వేల కోట్లు ఎట్ల పెడుతున్నరు అని అడిగాం. అదానీని దాటిపోయేలా ఉన్నావు.. అనే సరికి రేవంత్ రెడ్డికి కోపం వచ్చింది. మా బండారం బయటపెడ్త అన్నావ్.. నిన్న ఏం బయటపెట్టినవ్. 1985 లో మొదటి సారి కేసీఆర్ గారు ఎమ్మెల్యే అయ్యారు. తరువాత మంత్రి, డిప్యూటీ స్పీకర్, కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి అయ్యారు. 43 ఏళ్ల నుంచి శాసనసభ, లేదా పార్లమెంట్ లో ఉన్నారు. ఆయన ఎప్పుడు మాకు బాగా చదువుకోండి.. అని చెప్పేవారు. మంచిగా చదువుకుని అమెరికాలో ఆరు ఏళ్లు ఉద్యోగం చేశాను. నాలుగు పైసలు సంపాదించుకుని ఇండియాకు తిరిగి వచ్చాను 2004 సెప్టెంబర్ లో ఉద్యోగం మానదనే తిరిగి వచ్చాను. 2006లో కేసీఆర్ గారు రాజీనా?మా చేస్తే నాటి బై ఎలక్షన్ సమయంలో వచ్చి పనిచేశానని అన్నారు.

ఢిల్లీలో ఏఐ ట్రాకింగ్ ట్రాఫిక్

న్యూఢిల్లీ, : ల్లీలో ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా మార్చేందుకు కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.1,789.52 కోట్ల అంచనా వ్యయంతో ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌ను ఢిల్లీ పోలీసులు అమలు చేయనున్నారు. ఢిల్లీలోని 42 ప్రధాన ట్రాఫిక్ కారిడార్లను మూడు దశల్లో 24 నెలల్లోగా ఎఓ పరిధిలోకి తీసుకురానున్నారు. ఆ తర్వాత ఐదేళ్లపాటు ఆపరేషన్, మెయింటెనెన్స్ కొనసాగనుంది.ఈ వ్యవస్థలో ఏఐ ఆధారిత అడాప్టివ్ ట్రాఫిక్ సిగ్నల్స్, రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారం, ఆటోమేటెడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. ట్రాఫిక్ పరిస్థితులకు అనుగుణంగా సిగ్నల్ టైమింగ్‌లు వాటంతట అవే మారుతాయి. మొదటి ఫేజ్‌లో ఏడాది కాలంలో 5 కారిడార్లలో 250 స్మార్ట్ సిగ్నల్స్, ప్రధాన కమాండ్ సెంటర్ ఏర్పాటవుతుంది.ఫేజ్ 2లో ఆరునెలల్లో 7 కారిడార్లలో 222 స్మార్ట్ సిగ్నల్స్, డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటవుతుంది. మూడో ఫేజ్‌లో ఆరునెలల్లో 30 కారిడార్లలో 620 స్మార్ట్ సిగ్నల్స్ ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ నేతృత్వంలోని మూడు కమిటీలు పరిశీలిస్తాయి.అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు గ్రీన్ కారిడార్ సౌకర్యం కల్పించనున్నారు. ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలను రియల్‌టైమ్‌లో గుర్తించి వేగంగా స్పందించేలా వ్యవస్థను రూపొందించను న్నారు. రాంగ్ రూట్, స్పీడింగ్, రెడ్‌లైట్ జంపింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ఇల్లీగల్ పార్కింగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడకం వంటి ఉల్లంఘనలను టెక్నాలజీ సాయంతో గుర్తించేలా ఉంటుంది. ఏఐ అనలిటిక్స్ ద్వారా దొంగిలించిన, బ్లాక్‌లిస్ట్ చేసిన వాహనాలు, రిపీట్ ఉల్లంఘనలు కూడా గుర్తించబడతాయి.వేరియబుల్ మెసేజ్ సైన్ బోర్డులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల
ద్వారా కమ్యూటర్లకు రద్దీ, డైవర్షన్‌లు, పార్కింగ్ సమాచారం అందిస్తారు. ట్రాఫిక్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సెక్యూర్ డేటా సెంటర్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ ఏర్పాటు కానుంది.
దీనికి సీ-డ్యాక్ సాంకేతిక సహకారం అందిస్తుంది.ఢిల్లీలో సుమారు 71 లక్షల యాక్టివ్ రిజిస్టర్డ్ వాహనాలు ఉన్నాయి. రోడ్డు మౌలిక సదుపాయాల విస్తరణ కంటే వాహనాల పెరుగుదల ఎక్కువగా ఉండటంతో ఈ అధునాతన వ్యవస్థ ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్ సేఫ్టీని గణనీయంగా మెరుగుపరచాలని ప్రభుత్వం భావిస్తోంది.

పాత బస్తీలో చారిత్రక బావికి ప్రాణం పోస్తున్న హైడ్రా



హైదరాబాద్: చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన హైదరాబాద్‌లో ఏ ప్రాంతానికి వెళ్లినా చారిత్రక నేపథ్యం ఉంటుంది. ఇక పాత బస్తీ గురించి ప్రత్యేకంగా చెప్పాలా.. అడుగడుగునా చారిత్రక సాక్ష్యాలు ఎన్నో.. అదే కోవకు వస్తుంది శివరాంపల్లిలోని బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు. ఈ చెరువుకు 356 ఏళ్ల చరిత్ర ఉంటే.. ఆ చెరువు కింది భాగంలో 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ప్రత్యేకమైన చారిత్రక నేపథ్యం ఉంది. ఇప్పటికే చెరువును పునరుద్ధరించి పాతబస్తీకి మణిహారంగా అందించిన హైడ్రా ఇప్పుడు ఆ చెరువు కింద ఉన్న ఊట బావికి కూడా జీవం పోయాలని నిర్ణయించింది. 1.50 ఎకరాల విస్తీర్ణంలోని ఈ చారిత్రక బౌలి పునరుద్ధరణను వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాలను సమన్వయం చేసే కార్యక్రమంగా హైడ్రా భావించింది. నిర్లక్ష్యానికి గురైన చారిత్రక ఆస్తిని తిరిగి ప్రజలకు అందివ్వడం.. పర్యావరణానికి ఉపయోగపడేలా చూడడమే ఈ బావి పునరుద్ధరణ ముఖ్య ఉద్దేశం. నగర చారిత్రక జల నిర్వహణ పద్ధతులను పౌరులు, విద్యార్థులు, భవిష్యత్ తరాలు తెలుసుకుని, అర్థం చేసుకునే అవకాశాన్ని హైడ్రా కల్పిస్తోంది. ఇటీవలే పనులు మొదలయ్యాయి. రెండు మూడు నెలల్లో ఈ పనులు పూర్తయి.. ఊటబావిలోకి పుష్కలంగా నీరు రానుంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారు బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును మార్చి నెల 8వ తేదీన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అప్పుడే ఈ చెరువుకు ఆనుకుని ఉన్న చారిత్రక బావి విషయాన్ని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెనువెంటనే అభివృద్ధికి అడుగులు పడ్డాయి. చెరువు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన విమోస్ టెక్నోక్రాట్స్ సంస్థనే ఇప్పుడు చెరువు కింద ఉన్న చారిత్రక బావి పునర్నిర్మాణాన్ని కూడా చేపట్టింది. నిజాంల కాలంలో పాలకులకు ఔషధ గుణాలున్న తాగునీరందించిన చెరువుతో పాటు కిందన ఉన్న ఊట బావి కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా చరిత్రను తవ్వితీసిన విషయం అందరికీ విధితమే. 100 ఎకరాల మేర విస్తరించి ఉన్న ఈ చెరువు కబ్జాలకు గురైంది. చివరకు 4 ఎకరాలకు పరిమితమైంది. హెచ్ ఎం డీ ఏ లెక్కల ప్రకారం 17 ఎకరాలు కగా ఆ మేరకు ఆక్రమణలను తొలగించి చెరువుకు హైడ్రా జీవం పోసింది. మట్టితో నింపేసి లే ఔట్‌గా మార్చిన తరుణంలో.. కబ్జాలను తొలగించి చెరువును తవ్వి తీసింది. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దింది. ఇప్పుడు ఊట బావిని కూడా పునరుద్ధరిస్తోం ది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టి, ఒండ్రుమట్టి (స్లష్), దట్టమైన పిచ్చి మొక్కలతో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కోల్పోయిన ఊట బావిని తవ్వి చరిత్రకు జీవం పోస్తోంది హైడ్రా. చరిత్రం ఎంతో ఘనం.. హైడ్రాతో భావి తరాలకది సజీవంచారిత్రక నగరంలో ఎన్నో పురాతన బావిలున్నాయి. ఒక్కో బావిది ఒక్కో చరిత్ర అయితే బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కిందఉన్న బావికి కూడా చాలా పేరుంది. ఈ ఊట బావిలో నీరు ఔషధ గుణాలుండేవని.. నిజాం పాలకులు ఆ నీటినే తాగేవారని చెబుతుంటారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా సరస్సు కేవలం ఒక జలవనరు మాత్రమే కాదు.. నగర ప్రజల వారసత్వ సంపద. మూడవ నిజాం సికందర్ జా పాలనా కాలంలో.. సుమారు 1770 ప్రాంతంలో ఈ సరస్సును నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సరస్సు కట్ట, పరిసరాల్లోని ఔషధ మొక్కల ద్వారా నీరు సహజంగా వడపోతకు గురై బౌలిలోకి చేరేదని, అక్కడి నీరు స్వచ్ఛతతో పాటు ఔషధ గుణాలకు కూడా విలువైనదిగా భావించేవారని చెబుతారు. ఔషధ గుణాలున్న ఈ నీటిని ఎద్ద బండ్ల ద్వారా సుదూర ప్రాంతాలకు తరలించేవారని, చివరకు లండన్ వరకు కూడా ఈ నీటికి సంబంధించిన ప్రయాణం జరిగినట్లు కథనాలు ఉన్నాయి. బుమ్ - రుక్న్-ఉద్-దౌలా చెరువు, ఔషధ మొక్కలు, పురాతన బౌలి.. ఇవన్నీ కలిసి హైదరాబాద్‌లో నీటి సంరక్షణ, సహజ వడపోత, ప్రకృతి ఆధారిత వైద్య విధానాలపై ఉన్న సంప్రదాయ జ్ఞానానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తాయి

పీదోసారి ఎన్నికలకు దానం...



హైదరాబాద్: ఖైరతాబాద్? నియోజకవర్గానికి బై ఎలక్షన్ (ఉపఎన్నిక)? అనివార్యం కానుంది. శాసనసభ్యుడు దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించబోనంటూ ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఆరు నెలల్లోపు బై ఎలక్షన్? నిర్వహించనున్నారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో హైకోర్టు తీర్పు కారణంగా దానంకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోర్టు తీర్పు అనంతరం దానం నాగేందర్ ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్‌కు బై ఎలక్షన్? వస్తే తానే బరిలో ఉంటానంటూ చెప్పారు.2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సికింద్రాబాద్ లోక్?సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హస్తం పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్? శాసనసభ్యులు స్పీకర్‌ను రెండేళ్ల క్రితమే కోరిన విషయం తెలిసిందే.ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం ఇచ్చినందువల్ల అనర్హత వేటు పడుతుందని దానం నాగేందర్ అనుకున్నారు. కోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ అందుకు సిద్ధంగా ఉండాలన్న వ్యూహంతోనే ఆయన గుంభనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఖైరతాబాద్‌కు ఒకవేళ బై ఎలక్షన్ వస్తే దానం నాగేందర్ పోటీ చేస్తే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది పదోసారి అవుతుంది.దానంపై అనర్హత వేటు పడటంతో తెలంగాణ భవన్ వద్ద భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్?) నేతలు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని, ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ రాజకీయాలకు ఇది చెంపపెట్టు అని ఖైరతాబాద్ బీఆర్ఎస్? ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు.దానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని బీజేపీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల నమ్మకాన్ని కాదంటే తగిన ఫలితం ఎదురవుతుందని వివరించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటం ఫలించింది అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.దానం నాగేందర్?పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా, దానంపై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. ఈ మేరకు దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి?, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.బీఆర్?ఎస్? సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల కాపీని స్పీకర్ సెక్రటరీకి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

యూపీలో ఎస్పీ రథయాత్ర.....



అఖిలేష్ యాదవ్ ప్రగతిశీల, సానుకూల దృక్పథం కలిగిన కూటమిగా అభివర్ణించారు.ఏ వర్గాలనైతే దృష్టిలో పెట్టుకొని అఖిలేష్ రథయాత్రను ప్రారంభించారో, అవే వర్గాలు గత ఎన్నికల్లో బీజేపీకి గంపగుత్తగా మద్దతిచ్చాయి. అందులో కొన్ని ఎంఐఎంకి మద్దతిచ్చాయి. ఈ సారి వాటిని చీల్చాలని అఖిలేష్ ఓ వ్యూహం కూడా వేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ రథ యాత్రకు అఖిలేష్ అచ్చు అలాంటి పేరే పెట్టారు కూడా. పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్ అని రథయాత్ర పేరు. అంతేకాకుండా ఒక్క రథయాత్రతో మూడు లక్ష్యాలను సాధించాలని అఖిలేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కుల ప్రాతిపదికన ప్రజలను సమీకరించడం, ప్రెషర్ పాలిటిక్స్ ను తెరపైకి తేవడం రెండోది, ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం. ఈ మూడు లక్ష్యాల కోసం ఈ యాత్రను చేపడుతున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీకి అఖిలేష్ 'ఖఆం రథం' రాకపై వివిధ రాజకీయ విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, లోక్‌సభ ఎన్నికల మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'ఇండియా' కూటమి పటిష్టంగా కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. ఈ కూటమిలో సీట్ల పంపకాలకు సంబంధించి ఇరు పార్టీల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ ఎంపీ అయినప్పటికీ, 1999 నుండి కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని నిరంతరాయంగా తన ఆధీనంలో ఉంచుకుంటూ వస్తోందన్న విషయాన్ని గమనించాలి. అయితే, ఆ ప్రాంతంలో పార్టీకి ఒక్క అసెంబ్లీ స్థానం కూడా లేదు. రాయ్‌బరేలీలో మొత్తం ఆరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి; 2022 అసెంబ్లీ ఎన్నికల్లో వీటిలో నాలుగింటిని ఎస్పీ గెలుచుకోగా, రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఈ సారి రాయ్ బరేలీపై కూడా అఖిలేష్ కన్నేశారు.

స్పోర్ట్స్ స్కూల్లో చెత్తాచెదారం..!



హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం.. పట్టించుకోని అధికారుల తీరు విద్యార్థులకు శాపంగా మారింది. పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనాభ్యసించాల్సిన విద్యార్థులు పేరుకుపోయిన చెత్త చెదారంతో సావాసం చేస్తున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాల్సిన విద్యార్థులు రోగాల బారిన ఇంటికెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. తమ పిల్లలు ఇలాంటి వాతావరణంలో ఉండాల్సి రావడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్: కాంగ్రెస్ ప్రభుత్వం తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్ హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించారు. ఇంకా ఇప్పటివరకు ఎలాంటి జీవో ప్రకటించలేదు.అరకొర వసతులు సమకూర్చి నెట్టుకొస్తున్నారు. రెండేళ్లుగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్పోర్ట్స్ పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులు ఆందోళనకరం గా మారాయి. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. దీంతో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు క్రీడలతో పాటు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన పాఠశాల ఆవరణలోనే చెత్త పేరుకుపోవడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోని అధికారులు..: చెత్త కారణంగా దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. అపరిశుభ్రత కారణంగా విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎటువైపు కన్నెత్తి చూడడం లేదని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్పోర్ట్స్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

నాలుగేళ్ల వేట.. ఆ నలుగురిని లేపాశారు... నలుగురు ఉగ్రవాదుల కథ సమాప్తం

ముంబై: జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు భారీ విజయాన్ని నమోదు చేశాయి. లష్కరే తోయిబా (ఎల్ఈటీ) సంస్థకు చెందిన సీనియర్ కమాండర్ మూసా అలియాస్ ఆసిఫ్ ఫౌజీని మంగళవారం బుద్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక ఫొటోలోని నలుగురు కీలక కమాండర్ల ముఠాలో మూసా చివరివాడు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఆ నలుగురు ఉగ్రవాదుల ఏరివేత పూర్తయినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.బుద్గాం జిల్లాలోని ఖాన్‌సాహిబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువత్‌కలాన్ ప్రాంతంలో మూసా కదలికలపై భద్రతా దళాలకు పక్కా గూఢచార సమాచారం అందింది. 2022 నుంచి కశ్మీర్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ నలుగురు కమాండర్లు అనేక హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం దాడి తర్వాత, ఈ నలుగురు కంబాట్ దుస్తుల్లో కలిసి ఉన్న ఫొటో ఒకటి బయటకు వచ్చి వైరల్ అయింది. అప్పటి నుంచి వీరిపై భద్రతా దళాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి.ఈ ముఠాలోని మొదటి ఉగ్రవాది కుల్గాంకు చెందిన లష్కరే కమాండర్ జునైద్ భట్‌ను 2024 డిసెంబర్ 3న శ్రీనగర్‌లోని దాచిగామ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. ఏడుగురి మృతికి కారణమైన గగన్‌గీర్ దాడిలో ఇతను కీలక సూత్రధారి.రెండో ఉగ్రవాది సులేమాన్‌ను భద్రతా దళాలు 2025 జులై 28న 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో చేపట్టిన ఆపరేషన్‌లో మట్టుబెట్టాయి. వైరల్ ఫొటోలో ఉన్న సులేమాన్, పహల్గాం దాడిలో పాల్గొన్నట్లు దర్యాప్తులో తేలింది.మూడో ఉగ్రవాది, పాకిస్థానీ జాతీయుడైన యాసిర్‌ను 2026 సెప్టెంబర్ 4న బుద్గాంలో జరిగిన 'ఆపరేషన్ అఖ్దర్'లో హతమార్చారు.

అంతా జెనీమయం!



హైదరాబాద్: మీరు ఏది కోరుకుంటే దాన్ని నెరవేర్చే 'అల్లావుద్దీన్ అద్భుత దీపం' గురించి వినే ఉంటారు కదా? ఇప్పుడు టెక్ ప్రపంచంలో అలాంటి ఓ మ్యాజిక్‌నే నిజం చేయబోతున్నది గూగుల్. అవును.. సుందర్ పిచాయ్‌ఇటీవల ప్రకటించిన'ప్రాజెక్ట్ జెనీ' ఇప్పుడు ఇంటర్నెట్ లోకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఇది ఈ లోకానికి చెందని టెక్నాలజీ' అని గూగుల్ సీఈవో వర్ణించారంటే.. మనం ఊహించే ఏఐ కంటే ఇది ఎన్నిరెట్లు పవర్‌ఫుల్‌గాఉండబోతున్నదో అర్థం చేసుకోవచ్చు. అసిస్టెంట్ నుంచి అడ్వైజర్ వరకు.. మీ ప్రతి అవసరాన్ని ముందే పసిగట్టేస్తుందట ఈ సరికొత్త 'డిజిటల్ జెనీ'. ఇప్పటివరకూ చూసిన చాట్‌బాట్లు మనం అడిగిన దానికి మాత్రమే సమాధానం ఇస్తాయి. కానీ 'ప్రాజెక్ట్ జెనీ' అలా కాదు. ఇది మీ అవసరాలను, మీ ఆలోచనలను ముందే పసిగట్టే.. ఓ 'ప్రోయాక్టివ్ ఏఐ'. మల్టీ-మోడల్ పవర్: ఇది కేవలం టెక్స్ట్ మాత్రమే కాదు.. మీరు చూస్తున్నది, వింటున్నది.. అంతేకాదు.. మీ చుట్టూ ఉండే పరిసరాలను కూడా అర్థం చేసుకుంటుంది. మీరు ఏదైనా పనిలో ఇబ్బంది పడుతుంటే.. మీరు అడగకముందే 'నేను సహాయం చేయనా?' అని అడుగుతుంది. అందుకే దీన్ని గూగుల్ తన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్‌గా పేర్కొంటున్నది. సుందర్ పిచాయ్ దీన్ని అంతలా పొగడటానికి ఓ కారణం ఉంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదు. మన దైనందిన జీవితంలో ఓ భాగం కాబోతున్నది. మనిషికి, యంత్రానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే ఓ అద్భుత వంతెన ఇది. మనిషి టెక్నాలజీని వాడే విధానాన్నే పూర్తిగా మార్చేయబోతున్నది. మీ ఫోన్, ల్యాప్‌టాప్, చివరికి మీ ఇంటి స్మార్ట్ డివైజ్‌లతో అనుసంధానమై.. ఓ అదృశ్య నేస్తంలా మీకు తోడుగా ఉంటుంది. మీరు బిజీగా ఉన్నప్పుడు మీ మెయిల్స్ షెడ్యూల్ చేయడం మొదలుకొని, మీ మూడ్‌ను బట్టి మ్యూజిక్ ప్లే చేయడం వరకూ అన్నీ ఈ 'జెనీ'నే చూసుకుంటుంది. ఏఐ రేసులో గూగుల్ మార్క్!: ఏఐలో మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి దిగ్గజాలు పోటీ పడుతున్న తరుణంలో.. 'ప్రాజెక్ట్ జెనీ'తో గూగుల్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నది. ఇందులో వాడిన అల్గారి థమ్స్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా డేటాను ప్రాసెస్ చేస్తాయి. కేవలం ఇన్ఫర్మేషన్ ఇవ్వడమే కాదు.. క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలనూసూచిస్తుంది. ఈప్రాజెక్ట్ మన చేతుల్లోకి వస్తే..'స్మార్ట్ లైఫ్' అనేపదానికి కొత్త నిర్వచనం లభిస్తుందనడంలో సందేహం లేదు. టెక్నాలజీ మన ఊహల కంటే వేగంగా దూసుకెళ్తున్నది. అల్లావుద్దీన్ దీపంలోని జెనీ.. కేవలం మూడు కోరికలే తీరుస్తుంది. గూగుల్ 'జెనీ' మాత్రం.. మన డిజిటల్ ప్రపంచంలో మరెన్నో అద్భుతాలు చేస్తుంది.

మనిషే చరిత్ర నిర్మాత



ఒకప్పుడు ఇతర జంతువులతో పాటు అడవుల్లో నివశించి, తన మేధో శక్తితో ఆధునిక మానవుడిగా ఎదిగిన వైనాన్ని వివరించే శాస్త్రాన్ని మానవ శాస్త్రం అంటారు. చరిత్ర క్రమాన్ని వివరించడానికి ఈ శాస్త్రం ఉపయోగపడుతుంది. ఆంత్రోపాలజీ (మానవ శాస్త్రం) అనేది ప్రాచీన, ప్రస్తుత మానవ ప్రవర్తన, జీవశాస్త్రం, సంస్కృతులు, భాషాశాస్త్రాల గురించి అధ్యయనం చేస్తుంది. ఆంత్రోపాలజీ చదవడం వల్ల వైద్యం, ప్రజారోగ్యం, వ్యాపారం, పర్యావరణ పరిరక్షణ, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్సెస్, ఫోరెన్సిక్, మ్యూజియం వంటి రంగాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి.మానవ శాస్త్రము ఒక జీవ శాస్త్రం మాత్రమే కాక ప్రపంచంలో వేర్వేరు జాతుల, తెగల ప్రజలు, వారి మధ్య చారిత్రాత్మకంగా ఏర్పడిన భేదాలను కూడా తెలిపే సాంఘిక శాస్త్రం కూడా. మానవ శాస్త్రజ్ఞులు అనేక ప్రాంతాలలో పరిశోధనలు చేసి ప్రజలు ప్రస్తుతం ఎలా జీవిస్తున్నారో, పూర్వం ఎలా జీవించేవారో పురావస్తు శాస్త్రము ప్రకారంగా అధ్యయనం చేస్తారు. ఈ అధ్యయనాలు ఆధునిక నగరాల నుంచి పల్లెటూర్లు, అడవిలో నివసించే తెగల దాక విస్తరిస్తూ ఉంటాయి. వివిధ సమూహాల్లో జనం సమయాన్ని, స్థలాన్ని, జీవన శైలిని ఎలా అవగాహన చేసుకున్నారో, ఈ అధ్యయనాలు పరిశీలిస్తాయి. అమెరికన్ ఆంత్రోపోలాజికల్ అసోసియేషన్ 2015లో జాతీయ ఆంత్రోపాలజీ దినోత్సవాన్ని ప్రారంభించింది. మరుసటి సంవత్సరం, వారు దానిని ప్రపంచ ఆంత్రోపాలజీ దినోత్సవంగా మార్చారు. ఆంత్రోపాలజీ ఒక దేశానికి మాత్రమే కాకుండా మొత్తం ప్రపంచానికి ముఖ్యమైనది. ఇందులో పురావస్తు శాస్త్రం చాలా ముఖ్యమైంది. సహజంగా ఇది ప్రతి ఏటా ఫిబ్రవరి మూడవ గురువారం వస్తుంది. ఈ లెక్క ప్రకారం ఈ ఏడాది న వచ్చింది. మనిషి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ఆధునిక మానవుడిగా ఎదిగాడు. దీనికోసం ఎన్నో పోరాటాలు చేశాడు. మరెన్నో రాజ్యాలను ఆక్రమించు కున్నాడు. మత భావనలను దాటి సైన్స్‌లో ఎన్నో ఆవిష్కరణలు చేశాడు. ఎన్నో వ్యాధులకు నివారణ మార్గాలు కనిపెట్టాడు. ప్రతి పూర్వ తరం తర్వాత తరానికి అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని వారసత్వంగా ఇచ్చింది. సైన్స్ అభివృద్ధితో దేశాల మధ్య సరిహద్దులు తొలిగాయి. కొత్త అవకాశాలు వచ్చాయి. సృజనాత్మకత ప్రతి రంగంలో పెరుగుతుంది. కొత్త నైపుణ్యాలు అవసరం ఏర్పడుతుంది. మకొన్ని సవాళ్లు కూడా ఈ క్రమంలో ఎదురౌతున్నాయి. ప్రస్తుతం కృత్రిమ మేధ రాజ్యమేలుతున్నది. ఇంకా కొన్ని దేశాల పాలకులు సంకుచిత భావనలతోనే ప్రజలను పాలిస్తున్నారు. ఇంకా ప్రపంచాన్ని యుద్ధ మేఘాలు ఎక్కడో ఒక చోట ఆవరిస్తూనే ఉన్నాయి. ఒకవైపు పెరుగుతున్న మతోన్మాదం, మరోవైపు వాతావరణ కాలుష్యం ప్రపంచాన్ని తిరోగామి దిశలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మనిషి తన చరిత్రను పురోగామి దిశలో పయనింపజేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటాడనేది ఒక ఆసక్తికరమైన ప్రశ్న అవుతుంది.

రాజకీయామా నీదే పార్టీ?

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత విచిత్రమైన , ఆసక్తికరమైన సమీకరణాలకు తెరలేపాయి. సిద్ధాంతపరంగా బద్ధశత్రువులుగా కనిపించే పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారం కోసం చేతులు కలపడం 'అవకాశవాద రాజకీయం'గా కనిపిస్తున్నా, దీని వెనుక లోతైన వ్యూహాలు దాగి ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల కంటే స్థానిక గెలుపు గుర్రాలే కీలకం కావడంతో చాలా చోట్ల అనూహ్య పొత్తులు కనిపించాయి. బీజేపీ-కాంగ్రెస్, బీఆర్ఎస్-బీజేపీ వంటి అనంభవమైన కలయికలు కొన్ని మున్సిపాలిటీల్లో అధికార పీఠాలను కైవసం చేసుకున్నాయి. నిజామాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్-మజ్లిస్ జతకట్టడం గమనార్హం. రాష్ట్ర స్థాయిలో నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా, స్థానిక కౌన్సిలర్లు మాత్రం తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీల మధ్య ఉన్న గీతలను చెరిపివేశారు.బీఆర్ఎస్ నేత హరీష్ రావు వంటి వారు ఇతర పార్టీల అనైతిక పొత్తులపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో నాయకత్వం వ్యక్తిగత ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుంది. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నాటికి ఈ సమీకరణాలు మారిపోయి, మళ్ళీ ఆయా పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రాజకీయాలు నడుస్తాయి. అయితే ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీల మధ్య ఉన్న రాజకీయ అంటరానితనం పోయిందని స్పష్టం చేశాయి.ఈ ఎన్నికల తర్వాత అత్యంత ఆసక్తికరమైన చర్చ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ రెండు పార్టీలు కలవడం ద్వారా ఓటు బ్యాంక్ ఏకీకరణ జరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ఓట్ షేర్ కలిపితే అది అధికార పార్టీ కంటే ఎక్కువగా ఉండటమే ఈ చర్చకు ప్రధాన కారణం. కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి ఈ రహస్య లేదా బహిరంగ పొత్తు మున్సిపల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో, బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కలిపితే బలమైన శక్తిగా ఎదగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

దోమలపై హైటక్ యుద్ధం



కర్నూలు: ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు. దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.

ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డులు



ఏలూరు, : పాలనలో సరికొత్త సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందించనున్నారు. సోమవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులపై అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. జూన్ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పౌరసేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పాలనావరంగా పలు నంస్కరణలు తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే పాలనలో టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో స్మార్ట్ ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని ఆలోచన చేస్తోంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టమ్ ద్వారా వచ్చే జూన్ కల్లా రాష్ట్రంలోని కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సంజీవని ప్రాజెక్టు, జనాభా నిర్వహణ, పౌష్టికాహారం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సంజీవని ప్రాజెక్టు కింద జులై నాటికి రాష్ట్రంలోని 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల గురించి చంద్రబాబు చర్చించారు. జూన్ నాటికి రాష్ట్రంలోని కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు వచ్చే సంవత్సరానికి ఏపీని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.మరోవైపు ఈ ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయనుంది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందిస్తారు. ప్రతీ కుటుంబాన్ని ఓ యూనిట్ కింద పరిగణిస్తారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల మీద ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబం సమాచారం, వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు, పీ4 అంశాలు వంటివి తెలిసేలా ఈ కార్డులను డిజైన్ చేయనున్నారు.అలాగే ఈ కార్డుల సాయంతో రేషన్ కార్డు సేవలు, ఉపకార వేతనాలు, కులధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల వివరాలు, వ్యాక్సినేషన్ వంటి వివరాలను ట్రాక్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డులలో కుటుంబం మొత్తం వివరాలు ఉండటంతో.. సంక్షేమ పథకాల అమలు సమయంలో అర్హులకు లబ్ధి చేకూరనుంది. అలాగే పౌరసేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కుటుంబం మొత్తం సమాచారం ఉండటంతో పత్రాలను మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

ఏపీలో ఉపాధి పోరు..!



విజయవాడ: ఒకరిది ఉనికి కోసం పోరాటం. మరొకరిది ఆధిప త్యం కోసం ఆరాటం. పేదల కోసం తాము ఎంతో ఆలోచించి తెచ్చిన పథకం రూపురేఖలు మార్చారని కాంగ్రెస్..అప్పటి కంటే ఇంకా గొప్పగా తీర్చిదిద్దామని బీజేపీ ఎవరి వాదన వారిది. ఈ నేపథ్యంలో ఏపీలో ఇంట్రెస్టింగ్‌గా పొలిటికల్ సీన్ కనిపిస్తోంది. ఆఫ్టర్ ఏ లాంగ్ నవ్యాంధ్ర సెంట్రిక్‌గా..జాతీయ పార్టీలైనా.. కాంగ్రెస్, బీజేపీ ఎత్తుకు పైఎత్తు పాలిటిక్స్‌కు తెరలేపాయి.విభజన తర్వాత ఏపీలో డిపాజిట్లు కూడా దక్కించుకోలేని పరిస్థితిల్లో..వెంటిలేటర్ మీద కొనసాగుతోన్న హస్తం పార్టీ..అదును చూసి కమలం పార్టీని కార్నర్ చేసే స్కెచ్ వేస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఓవైపు పార్లమెంట్‌లో..దేశవ్యాప్తంగా ఎన్డీయే సర్కార్ తీరుకు నిరసనగా విమర్శల దాడి చేస్తూనే ఉంది హస్తం పార్టీ.సేమ్‌టైమ్ గతంలో ఏపీ వేదికగా పురుడు పోసుకున్న ఉపాధి స్కీమ్‌లో..ఇప్పుడు కేంద్రం తెచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ.. రాయలసీమ సెంట్రిక్‌గా అతిపెద్ద ప్రొటెస్ట్‌కు వ్యూహాలు రచిస్తోంది. దీంతో కాంగ్రెస్ స్కెచ్‌కు చెక్ పెట్టేందుకు..ఏపీలోనే హస్తం పార్టీ దూకుడుకు బ్రేకులు వేసేందుకు కమలం పార్టీ వేస్తున్న ప్లాన్స్..పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ సర్కార్-1 హయాంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. 2006 ఫిబ్రవరి నెలలో ఏపీలోని అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అయితే లేటెస్ట్‌గా ఉపాధి హామీ పథకం పేరును జీ రాం జీ స్కీమ్‌గా పేరు మార్చింది కేంద్రఅంతేకాదు ఉపాధి హామీ రూపురేఖలనే మార్చేసింది. మోదీ సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా..ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏపీ సెంట్రిక్‌గా ప్రారంభమైన పథకంపై..అదే చోట కేంద్రం తీరుకు నిరసనగా..అతిపెద్ద ప్రొటెస్ట్‌కు ప్లాన్ చేస్తోంది. ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో షర్మిల దీక్ష చేయబోతున్నారు.ఈ సభకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అటెండ్ వస్తారని అంటున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు కనుక ఈ దీక్షకు వస్తే.. దేశవ్యాప్త చర్చకు దారితీయడం ఖాయం. దీంతో కాంగ్రెస్‌కు ధీటుగా బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందట. ఏపీలో కాంగ్రెస్ విమర్శలను చెక్ పెట్టాలని..జీ రాం జీ స్కీమ్‌లో తెచ్చిన మార్పులతో మేలెంత అన్నది వివరించేందుకు రెడీ అయిందిఈ మధ్యే అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్. ఇప్పుడు ఆయనకు ఇంకో టాస్క్ అప్పగించిందట బీజేపీ అధినాయకత్వం. జీ రాం జీ చట్టంపై..అంటే ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన మార్పులతో ఎంత మేలు జరగబోతోందో వివరించేందుకు పీవీఎన్ మాధవ్ యాత్ర చేపట్టబోతున్నారట.ఏపీలోని అన్ని జిల్లాలలో సభలు, సమావేశాలు పెడుతూ కొత్త చట్టం ద్వారా ప్రజలకు ఎంత ఉపయోగం జరగనుంది..గతానికి కంటే ఎక్కువగా కలిగే ప్రయోజనం ఏమిటనేది వివరించాలని చూస్తున్నారట. గతంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు పెంచడంతో పాటు..పేదలను దృష్టిలో పెట్టుకుని పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారట.కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకానికి గండి కొడుతోందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి ఇక్కడే స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలనేది కమలనాథుల వ్యూహంటున్నారు. అందుకే పీవీఎన్ మాధవ్‌తో యాత్రకు శ్రీకారం చుడుతున్నారని..ఈ యాత్రకు కేంద్రమంత్రులు, జాతీయ నేతలను కూడా తరలివచ్చి..కాంగ్రెస్ అలిగేషన్స్‌పై కౌంటర్ ఇవ్వడంతో పాటు..కమలం పార్టీకి ఇంకింత మైలేజ్ తెచ్చే ప్లాన్ చేస్తున్నారట. ఇలా ఉపాధి హామీ పథకంపై..ఏపీ సెంట్రిక్‌గా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారేలా కనిపిస్తోంది.

టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ,గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు.

మరో అండర్‌పాస్..!

నెల్లూరు: ఏపీలో మరో అండర్‌పాస్ నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. నెల్లూరులో కీలకమైన అండర్‌పాస్ నిర్మాణానికి భూసేకరణ చేపట్టారు. ఇప్పటికే ఈ అండర్‌పాస్ నిర్మాణం కోసం రూ.115 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్ని కుదిరితే ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నెల్లూరుకు ఈ అండర్‌పాస్ కీలకంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల్ని వేగవంతం చేసింది. రోడ్లు, రైల్వే లైన్లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీలు, అండర్‌పాస్‌లు.. ఇలా ఎన్నో పనులు చేపడుతోంది. తాజాగా నెల్లూరు దగ్గర రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెడుతూ అండర్ పాస్ నిర్మాణానికి సిద్ధమైంది. నెల్లూరు సమీపంలోని చింతారెడ్డిపాళెం వెళ్లే జంక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం చేయనున్నారు. ఈ అండర్ పాస్‌ను ఏకంగా ఆరు వరుసలు గా నిర్మించనున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గతేడాది నవం బరులో మంజూరు చేసింది. అంతేకాదు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయగా.. ప్రస్తుతం భూసేకరణ చేపట్టారు. ఈ పనులు శరవే గంగా పూర్తిచేసి.. ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఈ అండర్‌పాస్ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.ఈ అండర్‌పాస్ కోసం మొత్తం రూ.115.27 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అండర్‌పాస్ నిర్మాణానికి 3.57 ఎకరాలు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ నిధుల్లో రూ.22 కోట్లు భూసేకరణ కోసం కేటాయించారు. ఈ అండర్‌పాస్ కోసం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి.. వెంటనే అధికారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అన్నీ కుదిరితే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అండర్‌పాస్ పనులు ప్రారంభించి.. దాదాపు 15 నెలల్లో పూర్తి చేయిస్తామని చెబుతున్నారు అధికారులు. అందుకే భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు అధికారులు.ఈ అండర్‌పాస్‌ను చింతారెడ్డిపాళేనికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ జంక్షన్ నుంచి హర నాథపురం చివర కలిసే కృష్ణపట్నం రోడ్డు దగ్గర దాబా వరకు పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

ఎయిర్ ఇండియా విమాన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్



ఫెస్టివల్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ కింద విద్యార్థులు దేశీయ విమాన టికెట్ ధరలపై 10 శాతం డిస్కౌంట్‌తో పాటు, అదనపు లగేజ్ సదుపాయం మరియు తక్కువ ధరకు డేట్ మార్చుకునే వెసులుబాటును పొందవచ్చు. ఈ ఆఫర్ అక్టోబర్ 20, 2026 వరకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక బుకింగ్ ఛానెళ్ల ద్వారా అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక ఆఫర్ కింద విద్యార్థులకు దేశీయ వాల్యూ ఫేర్లపై 10 శాతం తగ్గింపు లభిస్తుంది. సాధారణంగా ఉండే 15 కిలోల లగేజ్ కు బదులుగా విద్యార్థులు ఏకంగా 25 కిలోల వరకు లగేజ్‌ను ఉచితంగా తీసుకెళ్లవచ్చు. అంటే ఇందులో అదనంగా 10 కిలోల లగేజ్ వెసులుబాటు లభిస్తుంది. అంతేకాకుండా.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకునే విద్యార్థులు కేవలం రూ. 99 చెల్లించి తమ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా డొమెస్టిక్ లేదా ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ బుక్ చేసుకునే కస్టమర్లు 'ఎఐఇఖ' కోడ్‌ను ఉపయోగించి అదనంగా మరో 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చని ఎయిర్ లైన్స్ తెలిపింది. అయితే ఇందుకు కొన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఈ విద్యార్థి ఆఫర్‌ను పొందడానికి విద్యార్థులు కనీసం 12 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ప్రయాణ సమయంలో గుర్తింపు పొందిన విద్యా సంస్థ జారీ చేసిన సరైన స్టూడెంట్ ఫోటో ఐడీ కార్డ్‌ను విధిగా కలిగి ఉండాలి. ఈ ఐడీ కార్డ్‌పై విద్యార్థి పేరు , పుట్టిన తేదీ స్పష్టంగా ఉండాలి. ఎయిర్‌పోర్టులో చెక్-ఇన్ చేసే సమయంలో ఈ ఐడీ కార్డ్‌ను చూపించాల్సి ఉంటుంది. విద్యార్థుల ఆఫర్‌తో పాటు.. అర్హత కలిగిన వీసా డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే దేశీయ, అంతర్జాతీయ విమాన బుకింగ్‌లపై రూ. 600 వరకు తగ్గింపును కూడా ఎయిర్‌లైన్స్ అందిస్తోంది. కస్టమర్లు ఈ ఆఫర్ కోసం 'ఎఐంఈఒజ' కోడ్‌ను ఉపయోగించవచ్చు. ఈ ఆఫర్ అక్టోబర్ 9, 2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ 500కి పైగా విమానాలను నడుపుతూ, 48 దేశీయ,16 అంతర్జాతీయ గమ్యస్థానాలను కలుపుతోంది. ఈ ఎయిర్‌లైన్స్ విమాన కాక్ట్‌లో 100కి పైగా బోయింగ్ 737, ఎయిర్‌బస్ ం320 విమానాలు ఉన్నాయి. విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గించేందుకు ఈ ప్రత్యేక ఆఫర్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

అమెరికాతో యుద్ధాన్ని కోరుకోవట్లేదు....



ఇరాన్- అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించాల్సింది అమెరికానేనని స్పష్టం చేశారు. యుద్ధాన్ని కొనసాగించాలని తాము కోరుకోవట్లేదన్నారు. దీన్ని ఎలా ముగించాలనే విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం లేదని చెప్పారు. అయితే.. అగ్రరాజ్య ఒత్తిడికి టెహ్రాన్ ఎప్పటికీ లొంగబోదన్నారు. తమ దేశంలోని ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి.. అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ నాయకులు అశాంతి వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఇరాన్‌కు గానీ.. అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కావని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది చివరి నాటికి యుద్ధం ముగుస్తుందా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు అమెరికా-ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుంటే.. మరోవైపు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై దాడులను ఉద్ధృతం చేస్తున్నారు.తాజాగా మరోసారి హూతీలు రియాద్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారు. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్, క్షిపణి దాడులు జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు హూతీ సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఈ దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు.

పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..!



క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమంటుండటంతో పెట్రోల్, డీజిల్ రేట్లు మళ్ళీ పెరుగుతాయేమోనని అందరిలోనూ రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరగడం వల్ల మన దేశీయ ఆయిల్ కంపెనీలు రోజుకు దాదాపు రూ. 530 కోట్లతో భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. సాధారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధర పెరిగినప్పుడు మన దగ్గర కూడా ఇంధన ధరలను పెంచడం సహజం. అయితే, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఆలోచన లేదా ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టత రావడంతో వాహనదారులకు పెద్ద ఉపశమనమే లభించింది. ఈ మధ్య కాలంలో భారతీయ క్రూడ్ ఆయిల్ బాస్కెట్ ధర బారెల్‌కు ఏకంగా 115.27 డాలర్లకు చేరుకుంది. ఇక, ఈ నెల సగటు ధర కూడా 114.83 డాలర్లుగా ఉంటూ రికార్డు స్థాయికి దగ్గరవుతోంది. నవంబర్‌లో జరగబోయే అమెరికా మిడ్-టర్మ్ ఎన్నికల నేపథ్యంలో ముడిచమురు మార్కెట్లో మరింత హెచ్చుతగ్గులు ఉండే అవకాశముంది. ఇది భారత దిగుమతుల బిల్లుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల వల్లే ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' (ఎఅఖీం) అంచనా ప్రకారం.. ఇంధన విక్రయ సంస్థలు (ఔఓఅబ) రోజువారీగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నాయి. పెట్రోల్‌పై లీటరుకు రూ. 8, డీజిల్‌పై లీటరుకు రూ. 9 చొప్పున మార్కెటింగ్ మార్జిన్లు మైనస్‌లోకి వెళ్లిపోగా, వాస్తవంగా పెట్రోల్‌పై కొన్ని రూపాయలు, డీజిల్‌పై ఏకంగా రూ. 23 వరకు నష్టం వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీనికి తోడు వంటగ్యాస్ (ఒఖఉ) సిలిండర్‌పై కూడా దాదాపు రూ. 300 వరకు రికవరీ లోటు నమోదవుతోంది. చమురు ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా సరఫరా నిలిచిపోవడమే. ముఖ్యంగా ఆయిల్ ట్యాంకర్లు ఎక్కువగా వెళ్ళే అతిముఖ్యమైన మార్గం 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' గుండా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో గ్లోబల్ మార్కెట్‌లో కొరత ఏర్పడింది. అయితే ఈ సమస్యను పరిష్కరించి ఇంధన నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా భారత ప్రభుత్వం తీవ్రంగా చర్చలు జరుపుతోంది. ధరలు పెంచకుండా ఉండటానికి ప్రభుత్వం ప్రధానంగా ఎనర్జీ సెక్యూరిటీపై దృష్టి పెట్టింది. మన దేశానికి నిరంతరం ఇంధన సరఫరా అందేలా చేయడం కోసం రష్యా నుంచి ముడిచమురు కొనుగోలును కొనసాగించడంతో పాటు.. ఇరాక్, సౌదీ అరేబియాల నుంచి కూడా దిగుమతులు పెంచుకుని సరఫరా వనరులను విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు ప్రధానమైన సవాళ్లు ఉన్నాయి. ప్రజలపై భారం పడకుండా దేశీయంగా ఇంధన ధరలను స్థిరంగా ఉంచడం, నష్టాల్లో ఉన్న ఆయిల్ కంపెనీల ఆర్థిక పరిస్థితిని కాపాడటం, గ్లోబల్ టెన్షన్ల మధ్య ఎలాంటి అంతరాయం లేకుండా క్రూడ్ ఆయిల్ దేశానికి వచ్చేలా చూడటం. ఒకవేళ అంతర్జాతీయ మార్కెట్లో చమురు మంట ం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఆయిల్ కంపెనీలను ఆదుకోవడానికి ప్రభుత్వం సొంతంగా ఆర్థిక సాయం లేదా సబ్సిడీని అందించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.

బీఎస్ఈలో ఎన్ఎస్ఈ గ్రాండ్ ఎంట్రీలిస్టింగ్ అయిన గంటలోనే కోటి షేర్లు ట్రేడ్...!



స్టాక్ మార్కెట్లో రక్తపాతం నడుస్తున్న వేళ.. ఒకే ఒక్క స్టాక్ మాత్రం దలాల్ స్ట్రీట్ మొత్తాన్ని తనవైపు తిప్పుకుంది. దేశీయ మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోతున్న తరుణంలో, భారత అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ 'నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్' సరికొత్త చరిత్ర లిఖించింది. బీఎస్ఈ వేదికగా లిస్టయిన క్షణాల్లోనే అద్భుత రికార్డులను తిరగరాసి ఔరా అనిపించింది. కేవలం ఒకే ఒక్క అడుగుతో దేశంలోనే అత్యంత విలువైన టాప్-10 కంపెనీల ఎలైట్ క్లబ్‌లోకి దూసుకెళ్లి దిగ్గజ కార్పొరేట్ సంస్థలనే విస్మయానికి గురిచేసింది. బీఎస్ఈలో అడుగుపెట్టిన వెంటనే ఎన్ఎస్ఈ మార్కెట్ విలువ ఏకంగా రూ. 4.56 లక్షల కోట్లకు చేరింది. ఈ దూకుడుతో హిందుస్థాన్ యూనిలీవర్ ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్ ఫార్మా, టైటాన్ వంటి దశాబ్దాల చరిత్ర కలిగిన బడా కంపెనీల మార్కెట్ క్యాప్‌ను వెనక్కి నెట్టి, భారత్‌లోనే 10వ అత్యంత విలువైన కంపెనీగా ఔఇ అవతరించడం విశేషం. మార్కెట్లు తీవ్రఒడిదుడుకుల్లో ఉన్న సమయంలోనూ ఈ ఘనత సాధించడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్ఎస్ఈ ఐపీవో ఇష్యూ ధర రూ. 1,785 కాగా, బీఎస్ఈలో రూ. 1,800వద్ద నామమాత్రపు ప్రీమియంతో (1% కంటే తక్కువ) లిస్టయింది.అయితే ఆతర్వాత కొనుగోళ్ల జోరు అనూహ్యంగా పుంజుకుంది. నిమి షాల వ్యవధిలోనే స్టాక్ దాదాపు 5 శాతం ఎగబాకి గరిష్టంగా రూ. 1,878 స్థాయిని తాకింది. ఆ తర్వాత కాస్త స్థిరపడి 3.36 శాతం లాభంతో రూ. 1,845 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది. అన్నింటి కంటే పెద్ద సెన్సేషన్ ఏమిటంటే.. లిస్టింగ్ అయిన ఫస్ట్ గంటలోనే దాదాపు కోటి (9.8 మిలియన్లు) ఎన్ఎస్ఈ షేర్లు చేతులు మారాయి. ఒక్క గంటవ్యవధిలోనే దాదాపు రూ. 1,800 కోట్ల విలువైన ట్రేడింగ్ వాల్యూమ్ నమోదు కావడం మార్కెట్ చరిత్రలోనే అరుదైన రికార్డుగా నిలిచిందని చెబుతున్నారు. సాగిన రూ. 22,569 కోట్ల విలువైన ఈ మెగా ఐపీవో 5.71 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇందులో క్యూఐబీ విభాగం12.68 రెట్లు, ఎన్ఐఐ విభాగం 6.55 రెట్లు రెస్పో?న్స్ దక్కిం చుకోగా, రిటైల్ కేటగిరీ 1.39 రెట్లు స్పందించింది. ఆఫర్ ఫర్ సేల్ విధానంలో భాగంగా దాదాపు 12.64 కోట్ల షేర్లనువిక్రయించడం ద్వారా ఎన్ఎస్ఈ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా సరికొత్త శకానికి నాంది పలికింది. మార్కెట్ నష్టాల సుడిగుండంలో ఉన్నప్పటికీ, ఎన్ఎస్ఈ నమోదు చేసిన ఈ రికార్డు ఎంట్రీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

'హ్యాక్స్' సిరీస్‌తో చరిత్ర సృష్టించిన జీన్ స్మార్ట్...



ప్రముఖ నటి జీన్ స్మార్ట్ ఎమ్మి అవార్డ్స్ చరిత్రలో అరుదైన ఘనత సాధించారు. ఒకే టెలివిజన్ షోలోని అన్ని సీజన్లకు గాను ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న తొలి మహిళా నటిగా ఆమె రికార్డు సృష్టించారు. 'హ్యాక్స్' సిరీస్‌లో డెబోరా వాన్స్ పాత్రలో అద్భుత నటనకు గాను ఆమె 'ఉత్తమ కామెడీ సిరీస్ నటి' (ఃవబబి ంఞబితీవబబ తిని జీ అనీఎవటఎ ూవతీతివబ) విభాగంలో ఈ అవార్డును గెలుచుకున్నారు. ఎచ్‌బీఓ మాక్స్‌లో ప్రసారమైన 'హ్యాక్స్' ఐదో సీజన్‌కు గాను ఆమెకు ఈ పురస్కారం లభించింది. నటి జెండాయా చేతుల మీదుగా జీన్ స్మార్ట్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు సభలో ఉన్నవారంతా లేచి నిలబడి (స్టాండింగ్ ఒవేషన్) శుభాకాంక్షలు తెలిపారు. అవార్డును స్వీకరించిన అనంతరం జీన్ స్మార్ట్ మాట్లాడుతూ తనదైన శైలిలో నవ్వులు పూయించారు.

ఏఐతో పాటు కంపెనీ అసలైన సంపద కూడా బయటకు వెళ్లే ప్రమాదం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వేగంగా స్వీకరిస్తున్న సంస్థలు, దానిద్వారా లాభాలు పొందడంతో పాటు తమ అత్యంత విలువైన సంస్థాగత జ్ఞానసంపదను కూడా అనుకోకుండా ఏఐ కంపెనీలకు అందించే ప్రమాదం ఉందని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల హెచ్చరించారు. దీన్నే ఆయన 'రివర్స్ ఇన్ఫర్మేషన్ పారడాక్స్' గా అభివర్ణించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్టు చేసిన నాదెళ్ల, ఏఐ యుగంలో కంపెనీలు మేధస్సు కోసం ఒకసారి డబ్బుతో, రెండోసారి తమ సొంత పరిజ్ఞానంతో రెండుసార్లు చెల్లిస్తున్నాయని అన్నారు. ఏఇ నుంచి మెరుగైన ఫలితాలుకావాలంటే సంస్థలు ఎక్కువ సమాచారం, డేటా, పని విధానాలు, అనుభవాలను ప్రాంప్ట్‌ల రూపంలో పంచుకోవాల్సి వస్తోంది. ప్రతిపాదించిన 'ఇన్ఫర్మేషన్ పారడాక్స్'ను ప్రస్తావించిన నాదెళ్ల, ఏఐ దానికి పూర్తి విరుద్ధమైన పరిస్థితిని తీసుకొచ్చిందని అన్నారు. ఇది కేవలం డేటా ప్రైవసీసమస్య కాదు. ఉద్యోగులు చేసే ప్రతి ప్రాంప్ట్,ప్రతి సవరణ, ప్రతి మూల్యాంకనం ఏఐకి సంస్థలోని అనుభవం, నైపుణ్యం, నిర్ణయ సామర్థ్యాన్నినేర్పిస్తుంది. ఏఐసేవలందించే సంస్థలకు వినియోగదారుల గురించి మరింత సమాచారంచేరుతుంటే, తమ జ్ఞానం ఎలాఉ పయోగిస్తున్నారనే విషయం కస్టమర్లకు స్పష్టంగా తెలియదు.

హార్మూజ్‌పై అమెరికా కన్ను..!

హార్మూజ్ జలసంధి అనేది ఏ ఒక్క దేశానికి చెందిన వ్యక్తిగత ఆస్తి కాదు. ఇది ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉన్న ఒక అంతర్జాతీయ సముద్ర జలమార్గం. భౌగోళికంగా దీని ఉత్తర తీరంలో ఇరాన్, దక్షిణ తీరంలో ఒమన్ దేశాలు ఉన్నాయి. అయితే ఈ మధ్య కాలంలో హార్మూజ్‌పై అమెరికా పెత్తనం ఎక్కువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ సముద్ర చట్టాల ప్రకారం ఈ జలసంధిపై ఏ ఒక్క దేశానికీ సంపూర్ణ యాజమాన్యం ఉండదు. ఇరాన్, ఒమన్ దేశాల ప్రాదేశిక జలాల గుండా ఇది వెళ్లినప్పటికీ, ప్రపంచ వాణిజ్య నౌకలు ప్రయాణించడానికి ఇది అంతర్జాతీయ మార్గంగా పరిగణించబడుతుంది. పర్షియన్ గల్ఫ్‌నుంచి బయటకు వచ్చేందుకు ఉన్న ఏకైక సముద్ర మార్గం ఇది కావడంతో, దీనిపై నియంత్రణ కోసం తరచూ రాజకీయ, సైనిక ఉద్రిక్తతలు చోటుచేసుకుంటుంటాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఈ జలసంధిని మళ్లీ మూసేశామని ఇరాన్ ప్రకటించగా.. అది తెరిచే ఉందని అమెరికా అంటోంది. హార్మూజ్‌పై నియంత్రణ తమదేనని టెహ్రాన్ ఘంటాపథంగా చెబుతుండగా.. అక్కడ తాము టోల్ వసూలు చేస్తామని అమెరికా బెదిరింపులకు దిగుతోంది. ప్రస్తుతం హార్మూజ్ పూర్తిగా ఏమీ మూతపడలేదు. సీమైన్స్ కారణంగా ప్రధాన మార్గంలో రాకపోకలు ఆగిపోయినా.. ఈ జలసంధిలోని వేరే మార్గంలో రోజూ పదుల సంఖ్యలో నౌకలు ప్రయాణిస్తున్నాయి. అయితే యుద్ధం మొదలవక ముందున్నంత ఎక్కువ స్థాయిలో మాత్రం రవాణా జరగడం లేదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. హార్మూజ్ నిర్వహణ విషయంలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఒమన్‌తోపాటు మరో ఆరు గల్ఫ్ దేశాలతో టెహ్రాన్ ప్రస్తుతం సమాలోచనలు జరుపుతోంది. ఈ జలసంధిలో తామే టోల్ వసూళ్లకు దిగుతామని ట్రంప్ హెచ్చరించినా.. ఆ ప్రక్రియను ఎలా చేపడతారన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే హార్మూజ్‌లో ఎవరు టోల్ వసూళ్లకు దిగినా.. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్యానికి సంబంధించి ఇప్పటివరకూ అనుసరిస్తున్న సూత్రాలను ఉల్లంఘించినట్లవుతుంది. హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరిగితే ప్రభావం వేల కిలోమీటర్ల దూరంలోని భారత కుటుంబాలపైనా పడొచ్చు.ముడిచమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజీ, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. 85 శాతానికి పైగా ప్రపంచ సముద్ర మార్గంలో రవాణా అయ్యే చమురులో హార్మూజ్ గుండా వెళ్లేది దాదాపు 20 శాతం ఉంటుందని అంచనా. ఎల్ఎన్‌జి సరఫరాలో కూడా గణనీయమైన భాగం ఇదే మార్గం గుండా వెళ్తుంది. అంటే.. హార్మూజ్‌లో రాకపోకలు ఆగితే ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులకు లోనవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతి దేశాల్లో భారత్ ఒకటి. మనం వినియోగించే ముడి చమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటాం.

సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్, ఖతర్ దేశాల నుంచి వచ్చే చమురులో పెద్ద భాగం హార్మూజ్ జలసంధి గుండా వస్తుంది. అంటే.. హార్మూజ్‌లో ఉద్రిక్తత ఆయా దేశాల నుంచి వచ్చే చమురు దిగుమతులపై పడుతుంది. హార్మూజ్ మన దేశంలో లేకపోయినా.. దాని ద్వారా వచ్చే చమురు మన దేశ ఆర్థిక వ్యవస్థని శాసిస్తుంది. ఇరాన్, అమెరికా గత కొన్ని రోజులుగా వాదోపవాదాలు చేసుకుంటున్నది హార్మూజ్ కోసమే. 'హార్మూజ్ జలసంధి ఇక మా భూభాగమే' అని ట్రంప్ ప్రకటించడాన్ని బట్టి దీనిపై ఇరాన్ ఆధిపత్యం తగ్గిపోతోందని చెప్పాలి. హార్మూజ్ జలసంధిలో ఇప్పుడు రెండు మార్గాల్లో నౌకల రాకపోకలు సాగుతున్నాయని చెప్పాలి. ఒకటి ఇరాన్ సూచించిన మార్గం కాగా.. రెండోది ఒమన్ ఉత్తర తీరం మీదుగా వెళ్లే షిప్పింగ్ ఛానెల్.

ఇది అమెరికా సూచించిన ఐక్యరాజ్యసమితి అధికారిక రవాణా మార్గం. అయితే, హార్మూజ్ తమ నియంత్రణలోనే ఉందని చెబుతోన్న ఇరాన్.. ఒమన్ రూట్‌లో వెళ్తోన్న నౌకలపై పదే పదే దాడులు చేస్తోంది. అయినప్పటికీ.. చాలా నౌకలు ఇదే మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. అమెరికా నౌకాదళాలు కల్పిస్తోన్న భద్రతతో ఈ నౌకలు ఒమన్ తీరం నుంచి ప్రయాణిస్తున్నాయి. అంటే ఇరాన్ ప్రమేయం లేకుండానే అవి ముందుకెళుతున్నాయి. కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ దేశాలు హార్మూజ్ మీదుగా పర్షియన్ గల్ఫ్‌ను దాటడానికి అతిపెద్ద క్రూడాయిల్ ట్యాంకర్లను వాడుతున్నాయి. ఈ జలసంధి నుంచి ప్రయాణిస్తోన్న అన్ని నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. తాము సూచించిన మార్గంలో ప్రయాణించే నౌకలకు రక్షణ కల్పిస్తోంది. ఇప్పుడు హార్మూజ్‌పై ఆధిపత్యం తగ్గితే ఇరాన్‌కి పెద్ద దెబ్బగానే అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు.

చలికాలంలో గుడ్డు తింటే..?



చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, జలుబు, అలసట తగ్గించడానికి గుడ్లు అనువైన సూపర్ ఫుడ్ అని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేసి, జీవక్రియను చురుకుగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచి, కండరాలను బలోపేతం చేస్తాయి. శీతాకాలం ప్రారంభం కాగానే చల్లదనం, జలుబు, అలసట వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడతాయి. ఈ నేపథ్యంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం అత్యవసరం. వైద్యులు, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుడ్లు చలికాలానికి అనువైన సూపర్ ఫుడ్‌గా పనిచేస్తాయి. గుడ్లలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, అధిక నాణ్యత గల ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. ఇవి శరీర జీవక్రియను చురుకుగా ఉంచి, చలి ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఉదయాన్నే అల్పాహారంలో గుడ్లు తీసుకోవడం వల్ల రోజంతా శరీరం వెచ్చగా ఉండటమే కాకుండా, జలుబు వల్ల కలిగే బిగుతు కూడా తగ్గుతుంది. శీతాకాలంలో శరీరానికి అదనపు శక్తి అవసరం. గుడ్లు పోషకాహారంతో నిండిన సంపూర్ణ ఆహారంగా ఉపయోగపడతాయి. తక్కువ పరిమాణంలోనే ఎక్కువ పోషణ అందించడం వీటి ప్రత్యేకత. గుడ్లలోని ప్రోటీన్ కండరాలను బలోపేతం చేసి, అలసటను తగ్గిస్తుంది. విటమిన్ డి, విటమిన్ బి12, సెలీనియం వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి.

నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..!

ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!

నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి.

నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగేయాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెలో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు,



మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి.ఇలాచేస్తుంటే పాదాలకండరాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉ పయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్టులా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి.

రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా..?



రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకిరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపాటై పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎంఎంహెచ్ నుంచి 15 ఎంఎంహెచ్ వరకు పెరుగుతాయి.

'కర్ణ'గా రాఘవ లారెన్స్



పెన్ మూవీస్ అధినేత జయంతి లాల్ గడా సమర్పణలో.. ఆర్‌వీ స్టూడియోస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్ అసోసియేషన్‌లో.. దర్శకుడు రమేష్ వర్మ నుంచి ఐదు భాషల్లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ఎపిక్ 'కర్ణ'. మహాభారతంలోని మహా వీరుడు కర్ణుడి మహాగాథ మరో సారి ఆవిష్కృతం కానుంది. ఈ మహా యోధుడి పాత్రలో నటుడు రాఘవ లారెన్స్ నటిస్తున్నారు. దర్శకుడు రమేష్ వర్మ తనదైన విజన్‌తో ఈ పురాణగాథను భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో రూపొందుతోంది.

ఐదు భాషల్లో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక ఎపిక్.. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది. భారీ సెట్స్, అద్భుతమైన వరల్డ్ డిజైన్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో 'కర్ణ' ప్రపంచాన్ని ఇంతకుముందెన్నడూ చూడని స్థాయిలో ఆవిష్కరిస్తున్నారు. మహాభారత కాలం నాటి రాజ్యాలు, యుద్ధభూములు, భారీ యుద్ధ సన్నివేశాలు.. ఇలా ప్రతి అంశాన్ని అత్యంత గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు.

ఫైనల్‌గా అఫీషియల్ అప్డేట్ ఇచ్చిన ధనుష్..!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నుంచి వస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'ఓమ్'. 'అమరన్' ఫేమ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది దసరా కానుకగా అక్టోబర్ విడుదల కాబోతున్నట్లు ఇప్పటికే టీమ్ ప్రకటించారు. కానీ ఈ సినిమా అనుకున్న టైమ్ కు రావడం లేదని, వాయిదా పడుతుందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా దీనిపై స్పందిస్తూ అఫీషియల్ అప్డేట్ ఇచ్చాడు ధనుష్. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా ఓ కీలక నోట్ షేర్ చేస్తూ.. 'ఎన్నో ఏళ్లుగా మనమందరం ఎంతో గౌరవించే, ఆరాధించే సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం 'జైలర్-2', మా సినిమా విడుదల పట్ల ఉన్న అపారమైన గౌరవంతో, మా చిత్రం 'ఓ' విడుదలను మరో తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాము. అలాగే.. ఈ ఏడాది దీపావళికి కూడా మేము మా చిత్రాన్ని విడుదల చేయడం లేదు, ఎందుకంటే అదే తేదీకి సూర్య గారి చిత్రం విడుదల కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. వాస్తవానికి, వారు తమ విడుదల తేదీని ముందుగానే ప్రకటించారు. సినిమా అండ్ పరిశ్రమ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, పెద్ద చిత్రాల మధ్య పరస్పర అవగాహన ఉండాలని, ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించుకోవాలని మేము బలంగా విశ్వసిస్తున్నాము.



'జార్జ్ క్రిష్' కథానాయిక...

దర్శకుడు శ్రీను వైట్లతో హీరో శర్వానంద్ తొలిసారి సినిమా చేస్తున్నారు. వీరి కాంబోలో 'జార్జ్ క్రిష్' సినిమా పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తాజాగా ఈసినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి ఇందులో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరీకి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ బూస్టర్‌ను రేపు



విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.

భయంతో మంచి ప్రాజెక్ట్ వదులుకోవడం సిగ్గుగా అనిపించింది



సినిమాల్లో బోల్డ్ సీన్లు చేయడం, ఆన్-స్క్రీన్ రొమాన్స్ గురించి మాట్లాడటం బయటకు చాలా సాధారణంగా కనిపించినా, దానివల్ల నటీమణులు ఎదుర్కొనే మానసిక క్షోభ చాలా తీవ్రంగా ఉంటుందని నటి రాధికా ఆప్టే తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్‌లో ఎదురైన భయానక అనుభవాలను పంచుకున్నారు. గతంలో తాను నటించిన ఓ సినిమాకు సంబంధించిన ఇంటిమేట్ సీన్ లీక్ కావడంతో.. నాలుగు రోజుల పాటు ఇంటి నుంచి కాలు బయటపెట్టలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. ఆ లీక్ కారణంగా తన వ్యక్తిగత జీవితం ఎంతగా ప్రభావితమైందో చెబుతూ.. తన స్టైలిస్ట్ డ్రైవర్ ఆ వీడియోను చూసి తనను విచిత్రంగా చూడటం, అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యా న్ కూడా దాని గురించి మాట్లాడటం తనను తీవ్రంగా భయపెట్టాయని చెప్పారు. మోగితే ఎవరో విమర్శించడానికి వస్తున్నారేమోనన్న టెన్షన్‌తో గడిపినట్లు తెలిపారు. ఆ క్లిష్ట సమయంలో తన డ్రైవర్, స్పాట్ బాయ్‌ను పిలిచి పరిస్థితిని వివరించి, మీకు అభ్యంతరం లేకపోతేనే నన్ను రక్షించండి అంటూ ధైర్యంగా మాట్లాడానని, వాళ్ళు తోడుగా నిలవడంతో నే తనకు భద్రతా భావం కలిగిందని రాధిక గుర్తు చేసుకున్నారు. అలాగే, కేవలం వ్యక్తిగత విషయాలే కాకుండా.. ఒకసారి తన కుటుంబానికి ప్రమాదం జరుగుతుందనే భయంతో తాను నిజంగా చేయాలనుకున్న ఓ మంచి ప్రాజెక్ట్‌ను కూడా వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు.

ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతారు...

ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్ల మీద శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ నిర్మించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన ఈ సినిమాతో శశాంక్ యేలేటి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ క్రమంలో మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరోఫ ఫహద్ ఫాజిల్ మాట్లాడుతూ, 'తెలుగు నుంచి నాకు ఇంత ప్రేమ వస్తుందని, హైదరాబాద్‌లో ఇంత లవ్ దొరకుతుందని అనుకోలేదు. ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఫ్యామిలీతో కలిసి చూడండి. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. కార్తికేయ, శోభు గొప్ప నిర్మాతలు. సారా వల్ల ఈ సినిమా నాకు ఎంతో ప్రత్యే కంగా మారింది. నాకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మాకు సపోర్ట్ చేసిన బాలయ్యకి, కమల్ కి, మోహన్ లాల్ కి థాంక్స్' అని అన్నారు. 'ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. శశాంక్ కథను, స్క్రీన్ ప్లేని చాలా కొత్తగా రాసుకున్నాడు. టీజర్‌తో కొంత కథను రివీల్ చేశారు. ట్రైలర్‌తో మరి కొంత కథను చెప్పే ప్రయత్నం చేశాం. ఫహద్‌ని తెలుగులో ఇంట్రడ్యూస్ చేస్తుండటం ఆనందంగా ఉంది. సారా అద్భుతంగా నటించింది.

థ్రిల్ చేసే యూనిక్ కాన్సెప్ట్...



'డీజే టిల్లు'తో దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన విమల్ కృష్ణ.. మరో క్విర్కీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా చిలక ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ చిలక, రాజేష్ జగ్తియాని, హిరాచంద్ దండ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఈనెల థియేటర్లలోకి రానుంది. హీరో రాగ్ మయూర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరోగా వస్తున్నాను. ఇది నాకు చాలా ఆనందంగా ఉంది. 'డిజే టిల్లు' పెద్ద హిట్ తర్వాత విమల్ కృష్ణ నాతో సినిమా చేయాలనుకున్నారు. ఆయన ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. హీరో రాగ్ మయూర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరోగా వస్తున్నాను. ఎందుకంటే ఇలాంటి కథ ఎక్కడా లేదు. ఇలాంటి కథపై ఎవరూ సినిమా చేయలేదు. ఈనెల 25న ఒక అద్భుత మైన సినిమా మీ ముందుకు రాబోతోంది' అని అన్నారు. 'ఈ సినిమా మీద నేను చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. 100% హిట్ కొడుతున్నాం. 'డీజే టిల్లు' మీకు ఎలా సర్‌ప్రైజ్ ఇచ్చిందో, ఈ సినిమా కూడా మిమ్మల్ని 100% సర్‌ప్రైజ్ చేస్తుంది' అని డైరెక్టర్ విమల్ కృష్ణ చెప్పారు. ప్రొడ్యూసర్ రాజీవ్ చిలక మాట్లాడుతూ, 'ఇది స్టోరీ, కథనం, ప్రెజెంటేషన్‌లో డిఫరెంట్‌గా ఉండే సినిమా. చాలా యూనిక్ ఫిల్మ్' అని తెలిపారు. 'సినిమా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా మీ అందరి అభిమానంతో పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని ప్రొడ్యూసర్ మేఘా చెప్పారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com